తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి
గురువారం
13 ఆగష్టు 2026
పేజీలు : 8
Follow :



# అటవీ శాఖలో తీవ్ర విషాదం



○ వన్యప్రాణుల వేట కోసం అమర్చిన కరెంట్ ఉచ్చే నవీన్ ప్రాణం తీసింది.. ○ బాధ్యులపై కఠిన చర్యలు.. ○ కుటుంబానికి అండగా ఉంటామని హామీ..

**బూర్గంపహాడ్ ఆగస్టు 12 (జనంసాక్షి)**
వన్యప్రాణుల రక్షణ కోసం అడవిలో విధులు నిర్వహిస్తున్న ఓ ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌నే అక్రమ వేటగాళ్లు అమర్చిన విద్యుత్ ఉచ్చు బలితీసుకున్న ఘటన అటవీ శాఖలో తీవ్ర విషాదానికి దారి తీసింది. బూర్గంపహాడ్ మండలం నకిరేపేట సమీప అటవీ ప్రాంతంలో జరిగిన ఈ విషాద ఘటనతో అటవీ శాఖలో తీవ్ర విషాదం నెలకొంది. చెరువు సింగారం వెస్ట్ బీట్‌కు చెందిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ (ఎఫ్‌బీవో) నవీన్ విధి నిర్వహణలో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తుండగా విద్యుత్ ఉచ్చుకు గురై మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయింది.
వన్యప్రాణులను వేటాడేందుకు గుర్తుతెలియని వ్యక్తులు అడవిలో అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఈ ఉచ్చు వన్యప్రాణులను బలితీసుకోవాల్సింది పోయి.. అటవీ శాఖ ఫ్రంట్‌లైన్ సిబ్బంది ప్రాణాన్నే బలిగొంది.

**అడవిని కాపాడుతూ.. ప్రాణాలు కోల్పోయిన నవీన్**

అటవీ, వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా దట్టమైన, మారుమూల అటవీ ప్రాంతాల్లో నిరంతరం విధులు నిర్వహించే సిబ్బంది ఎదుర్కొంటున్న ప్రమాదాలకు నవీన్ మృతి తీవ్ర నిదర్శనంగా నిలిచింది. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన నవీన్ సేవలను అటవీ శాఖ గౌరవంగా స్మరించింది. ఆయన కుటుంబానికి అటవీ శాఖ అండగా ఉంటుందని జిల్లా అటవీ అధికారి శ్రీ సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, ఐఎఫ్ఎస్ తెలిపారు. ప్రభుత్వ నిబంధనలు, సంక్షేమ పథకాల ప్రకారం కుటుంబానికి అందాల్సిన అన్ని ప్రయోజనాలను ఎలాంటి జాప్యం లేకుండా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

**వేటగాళ్ల ఉచ్చుపై సమగ్ర దర్యాప్తు**

ఘటన సమాచారం అందిన వెంటనే అటవీ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అక్కడ లభించిన ఆధారాలను సేకరించి భద్రపరిచారు. విద్యుత్ ఉచ్చును ఎవరు ఏర్పాటు చేశారు? విద్యుత్‌ను ఎక్కడి నుంచి తీసుకున్నారు? ఏ వన్యప్రాణుల వేట కోసం ఉచ్చు అమర్చారు? దీని వెనుక వ్యవస్థీకృత వేట ముఠా ఉందా? అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగుతోంది. దర్యాప్తులో బాధ్యులుగా తేలిన వారిపై వన్యప్రాణి సంరక్షణ చట్టం, అటవీ చట్టాలు, ఇతర వర్తించే చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

**అక్రమ కరెంట్ ఉచ్చులపై జీరో టాలరెన్స్**

జిల్లాలో అక్రమ వేట, వన్యప్రాణుల అక్రమ రవాణా, విద్యుత్ ఉచ్చుల వినియోగంపై అటవీ శాఖ జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేస్తోంది. అనుమానాస్పద ప్రాంతాల్లో పెట్రోలింగ్, నిఘా, తనిఖీలను మరింత ముమ్మరం చేయాలని నిర్ణయించింది. ఈ ఘటన నేపథ్యంలో క్షేత్రస్థాయి సిబ్బందికి ప్రత్యేక భద్రతా సూచనలు జారీ చేశారు. అనుమానాస్పద విద్యుత్ తీగలు, ఉచ్చులను నేరుగా తాకకుండా, ముందుగా విద్యుత్ సరఫరాను నిలిపివేసినట్లు నిర్ధారించుకుని భద్రతా చర్యల అనంతరం మాత్రమే వాటిని తొలగించాలని సూచించారు.

**- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.**

అటవీ ప్రాంతాల్లో అనుమానాస్పద విద్యుత్ తీగలు, వేట ఉచ్చులు, వేట పరికరాలు లేదా అనుమానాస్పద వ్యక్తుల కదలికలు కనిపిస్తే వెంటనే అటవీ శాఖకు సమాచారం ఇవ్వాలని అధికారులు ప్రజలను కోరారు. విద్యుత్ ఉచ్చులను ఎట్టి పరిస్థితుల్లోనూ స్వయంగా తాకవద్దని హెచ్చరించారు. వన్యప్రాణులను కాపాడాల్సిన విద్యుత్ ఉచ్చు.. ఓ అటవీ ఉద్యోగి ప్రాణాన్నే బలిగొనడం జిల్లాలో కలకలం రేపింది. నవీన్ మృతి అటవీ శాఖకు తీరని లోటని, ఆయన సేవలు, త్యాగాన్ని గౌరవంగా స్మరించుకుంటామని జిల్లా అటవీ శాఖ పేర్కొంది.

# హుజూర్‌నగర్ లైబ్రరీకి మహర్దశ

❑రూ. 5 లక్షలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
❑గ్రంథాలయంలో మౌలిక వసతులపై ఆరా ❑త్వరలోనే లైబ్రరీకి కొత్త హంగులు



**హుజూర్‌నగర్, ఆగస్టు 12 (జనంసాక్షి) :**
పట్టణంలోని ప్రభుత్వ గ్రంథాలయం త్వరలోనే కొత్త హంగులు సంతరించు కోనుంది. బుధవారం జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ డాక్టర్ ఎస్ ఆర్ రంగనాథన్ జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం గ్రంథాలయంలోని వసతులను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులు, నిరుద్యోగుల సౌకర్యార్థం మౌలిక సదుపాయాల కల్పనకు రూ. 5 లక్షల నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల సమస్యలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులతో కలెక్టర్ కాసేపు ముచ్చటించారు. పుస్తకాల లభ్యత, తాగునీరు, ఫర్నిచర్, వెలుతురు వంటి సౌకర్యాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చదువుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. గ్రంథాలయానికి వచ్చే పాఠకుల సంఖ్యకు అనుగుణంగా వసతులు పెంచాలని సూచించారు. మౌలిక వసతులకు రూ. 5 లక్షలు లైబ్రరీలో సివిల్ వర్క్స్, పెయింటింగ్, అదనపు కుర్చీలు, టేబుళ్లు, తాగునీటి సౌకర్యం కోసం రూ. 5 లక్షల నిధులను మంజూరు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నిధులతో వెంటనే పనులు చేపట్టి, గ్రంథాలయాన్ని పాఠకులకు మరింత చేరువ చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను కూడా పరిశీలించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, వ్యవసాయ శాఖ ఏడిఏ రవి, తహసిల్దార్ కవిత, గ్రంథాలయ సెక్రెటరీ శ్రీధర్ రెడ్డి, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# చాడ గ్రామంలో రోడ్డు భద్రతపై పోలీసుల అవగాహన

○నిబంధనలు పాటిస్తేనే సురక్షిత ప్రయాణం○ గ్రామస్తులకు అవగాహన కల్పించిన ఎస్ఐ కుమారస్వామి యాదవ్




**మోటకొండూరు, ఆగస్టు 12(జనం సాక్షి):**
మోటకొండూరు మండల పరిధిలోని చాడ గ్రామంలో బుధవారం ఎస్సై కుమారా స్వామి యాదవ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై గ్రామస్తులు, యువతకు పలు సూచనలు చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం పోలీస్ శాఖ చేపట్టిన 'అరైవ్ అలైవ్ (సురక్షితంగా గమ్యం చేరుకుందాం)' ప్రచారంలో భాగంగా ఎస్ఐ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విధిగా రహదారి భద్రతా నిబంధనలు పాటించాలని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దని, మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రమాద రహిత గ్రామంగా చాడను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చాడ గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీనివాస్ ముదిరాజ్, వార్డు సభ్యులు ఈర్ల మైసయ్య, పోలీస్ సిబ్బంది, స్థానిక యువత మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.




# సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి

**అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష**

**ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలి ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**చందంపేట ఆగస్టు 12 (జనంసాక్షి)**
చందంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన మండల స్థాయి సమీక్ష సమావేశంలో దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ పాల్గొని మండలంలోని వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ప్రజలకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందేలా అధికారులు ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకొని పనిచేయాలని సూచించారు. ప్రధానంగా గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, రెవెన్యూ, వ్యవసాయం, సాగునీరు, విద్య, వైద్యం?ఆరోగ్యం, తాగునీరు, విద్యుత్, పౌరసరఫరాలు, ఉపాధి హామీ, మహిళా?శిశు సంక్షేమం, సంక్షేమ శాఖలు తదితర శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్షించారు. గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలని, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు, వ్యవసాయ సేవలు సకాలంలో అందేలా

మిగతా 2లో

## తిరంగా ర్యాలీ దేశ ప్రజల ఐక్యతను తెలియజేస్తుంది



**వలిగొండ, ఆగస్టు 12 (జనం సాక్షి ):**భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు మండల కేంద్రంలో విద్యార్థులతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ తిరంగా ర్యాలీలో పాల్గొన్న జాతీయవాదులు, బిజెపి నాయకులు, వివిధ కుల సంఘాల పెద్దలు మాట్లాడుతూ ..ఈ తిరంగా ర్యాలీ దేశ ప్రజల యొక్క ఐక్యతను తెలియజేస్తుందని,జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని, దేశ ఔన్నత్యం కోసం ప్రతి ఒక్క భారతజాతి బిడ్డ పనిచేయాలని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏలే చంద్రశేఖర్ ,సర్పంచ్ వెంకట పాపిరెడ్డి , బీసీ సంఘం నాయకులు సాయిని యాదగిరి , మాల మహానాడు జిల్లా అధ్యక్షులు యాదగిరి, బిజెపి సీనియర్ నాయకులు రాచకొండ కిష్టయ్య, కనతాల అశోక్ రెడ్డి, బందారపు రాములు,రాస వెంకట్, జిల్లా కార్యవర్గ సభ్యులు మైసొల్ల రామనర్స్, జిల్లా నాయకులు బచ్చు శ్రీనివాస్, మై సొల్లా మచ్చగిరి మండల పదాధికారులు నాగరాజు, రంజిత్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి లో డే లింగస్వామి గౌడ్, మండల కార్యదర్శిలు వెంకటేశం, మహేష్, శ్రీనివాస్, మండల నాయకులు నరసింహ, రామచంద్రం,చిన్న మచ్చ గిరి, పెద్ద కిట్టు, వెంకటేశం, జంగయ్య, వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మోటకొండూరు నూతన ఎస్ఐకి ప్రెస్ క్లబ్ ప్రతినిధుల శుభాకాంక్షలు

### మర్యాదపూర్వకంగా కలిసిన జర్నలిస్టులు



**మోటకొండూరు, ఆగస్టు 12(జనం సాక్షి):**–మోటకొండూరు మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన బి. కుమారస్వామి యాదవ్‌ను మోటకొండూరు ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐని కలిసిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై వారు కాసేపు చర్చించారు. ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టుల పాత్ర కీలకమని, పోలీసులు మరియు మీడియా సమన్వయంతో పని చేస్తే సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మోటకొండూరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు చామల మహేందర్ రెడ్డి (వార్త), ప్రధాన కార్యదర్శి గుర్రాల నాగరాజు (జనం సాక్షి), సంయుక్త కార్యదర్శి సుధగాని నవీన్ గౌడ్ (మన తెలంగాణ), సహాయ కార్యదర్శి కోల పరుశు రాములు (నేటి వాస్తవాలు) తదితరులు పాల్గొన్నారు.

## ప్రయివేట్ పాఠశాల డైరెక్టర్ రూపారెడ్డి దారుణ హత్య



**కొండమల్లేపల్లి,ఆగస్టు12(జనంసాక్షి)** కొడమల్లేపల్లి మండల కేంద్రంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ మంగళవారం అర్ధరాత్రి దారుణ హత్యకు గురయ్యారు. పట్టణంలోని జేబీ కాలనీలో నివాసం ఉంటున్న రూప రెడ్డి (51)ని రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. రూపారెడ్డి తలపై బలమైన వస్తువులతో కొట్టడంతో తీవ్రగాయాలతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. హైదరాబాద్ లోఉన్న ఆమె భర్త ఫోన్ చేయగా రూప ఎంతకు స్పందించకపోవడంతో ఇంట్లో అద్దెకు ఉంటున్న వాళ్లకు కాల్ చేశారు. వారు వెళ్లి చూడగా రూపరెడ్డి రక్తపు మడుగులో పడి ఉన్నారు. సమాచారం అందుకున్న డిఎస్పి శ్రీనివాస్ రావు, సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. రూపా రెడ్డి గత 28 సంవత్సరాలుగా నాగార్జున పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నరు. ఆకస్మాత్తుగా రూపారెడ్డి దుండగుల చేతులో దారుణ హత్యకు గురి కావడంతో పట్టణ ప్రజలు ఉలిక్కి పడ్డారు. రూప రెడ్డి దారుణ హత్యకు గల కారణాలను పోలీసులు తీవ్రంగా శోధిస్తున్నారు. దుండగులు ఏ స్థాయిలో ఉన్న పట్టుకొని చట్టపరంగా శిక్షిస్తామన్నారు.

# మారేళ్లపాడు పనుల్లో జాప్యానికి ప్రతిపక్షాలే కారణం

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్



**అశ్వాపురం ఆగస్టు 12 (జనంసాక్షి)** తుమ్మలచెరువు ఆయకట్టు రైతులకు త్వరితగతిన సాగునీరు అందించేందుకు ప్రభుత్వం మారేళ్లపాడు పనులను వేగవంతం చేస్తుంటే, కొన్ని ప్రతిపక్ష పార్టీలు రాజకీయ ప్రయోజనాల కోసం పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అశ్వాపురం మండల అధ్యక్షుడు ఓరుగంటి రమేష్ ఆరోపించారు.అశ్వాపురం మండల కేంద్రంలోని ఓరుగంటి వీరయ్య భవన్‌లో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని రైతులకు సాగునీరు అందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టిందన్నారు. పనులు వేగంగా కొనసాగుతున్న సమయంలో కొందరు ప్రతిపక్ష నాయకులు రైతులను అడ్డం పెట్టుకుని సుమారు 150 మీటర్ల మేర పనులను నిలిపివేయించడం వల్ల జాప్యం ఏర్పడుతోందని పేర్కొన్నారు.ప్రభుత్వంపై విమర్శలు చేయడం ద్వారా రాజకీయ లబ్ధి పొందడం కంటే, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనులు సజావుగా జరిగేలా సహకరించాలని రమేష్ కోరారు. రైతులకు నీరు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, పనులకు ఆటంకాలు తొలగితే ఆయకట్టు రైతులకు మరింత త్వరగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు.ప్రతిపక్షాల ఎన్ని అడ్డంకులు ఉన్నప్పటికీ ప్రభుత్వం నిర్దేశించిన ప్రణాళిక ప్రకారం పనులను పూర్తి చేస్తామని, ఆగస్టు 15న మోటార్ల డ్రై రన్ నిర్వహించనున్నట్లు తెలిపారు. రైతులకు సాగునీరు అందించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాలు సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో ఉసా అనిల్, ఆవుల రవి, మట్టె భద్రారెడ్డి, గాదె వెంకటరెడ్డి, లంకమల్ల కొండలరావు, రావులపల్లి నరసింహారావు, గొల్లపల్లి నరేష్, జినుగు రాము తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలి

### త్రాగునీటి అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి



**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు -12( జనం సాక్షి ):**ఎల్‌నినో ప్రభావం కారణంగా రానున్న వర్షపాతం తక్కువగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సూచించారు. ఎల్‌నినో పరిస్థితులు, జిల్లాలో వర్షపాతం, భూగర్భ జలాల పరిస్థితి, వ్యవసాయంపై ప్రభావం తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్‌నినో ప్రభావంపై వాతావరణ నిపుణుల అంచనాలు, జిల్లాలో నెలకొన్న పరిస్థితులను కలెక్టర్ వివరించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి వాతావరణ నిపుణుల అంచనాల ప్రకారం రాబోయే రెండు నుంచి మూడు నెలల్లో ఎల్‌నినో ప్రభావం బలంగా ఉండే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసిన వెంటనే సాధారణ వర్షపాతం ఉంటుందని భావించి రైతులు అధిక నీటి అవసరమయ్యే పంటల సాగుకు వెళ్లవద్దని సూచించారు. ఆకాశంలో మేఘాలు ఏర్పడినప్పటికీ ఆశించిన స్థాయిలో వర్షాలు కురిసే అవకాశం తక్కువగా ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారని తెలిపారు.రైతులు వర్షాలను మాత్రమే కాకుండా భవిష్యత్తులో నీటి లభ్యతను కూడా దృష్టిలో ఉంచుకుని పంటల సాగుపై నిర్ణయం తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తక్కువ నీటితో సాగు చేయగల పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని, నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకోకుండా నీటి ఆధారిత పంటలను సాగు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలిపారు. వ్యవసాయ సీజన్ ప్రారంభానికి ముందుగానే ఎల్‌నినో పరిస్థితులు, వర్షపాతం, భూగర్భ జలాల లభ్యతపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.గత ఏడాదితో పోలిస్తే జిల్లాలో ప్రస్తుతం భూగర్భ జల మట్టాలు సుమారు 6.5 నుంచి 8 అడుగుల మేర తగ్గాయని కలెక్టర్ తెలిపారు. బోర్లు ఉన్నాయనే కారణంతో వ్యవసాయం చేసుకోవచ్చని రైతులు భావించవద్దని సూచించారు. రానున్న నెలన్నర రోజుల్లో భూగర్భ జలాల లభ్యత మరింత తగ్గే అవకాశం ఉందని, ఈ పరిస్థితిని రైతులు ముందుగానే పరిగణనలోకి తీసుకోవాలని అన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో నీరు అత్యంత విలువైన వనరులని, అందుబాటులో ఉన్న నీటిని ఆచితూచి వినియోగించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు. వచ్చే జూలై వరకు అందుబాటులో ఉన్న భూగర్భ జలాలను త్రాగునీటి అవసరాలకు వినియోగించాల్సి ఉంటుందని అన్నారు. వ్యవసాయ అవసరాలతో పాటు భవిష్యత్తులో ప్రజల తాగునీటి అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకుని నీటి వినియోగంపై జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.నీటి లభ్యతను బట్టి పంటలను ఎంపిక చేసుకునేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. రైతులు భవిష్యత్తులో ఎదురయ్యే నీటి కొరతను దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల పంటలను ఎంచుకోవాలని కోరారు.ఎల్‌నినో ప్రభావంపై రైతుల్లో ముందస్తు అవగాహన కల్పించడం ద్వారా అధిక నీటి అవసరమయ్యే పంటల సాగును నియంత్రించవచ్చని, తద్వారా భవిష్యత్తులో నీటి సమస్యలను కొంతమేర నివారించవచ్చని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం జిల్లాలో తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని నిర్ధారించలేమని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలు, నిర్దేశిత విధానాల ప్రకారం వర్షాకాలం పూర్తయిన అనంతరం మాత్రమే వర్షపాతం, పంటల పరిస్థితి, ఇతర సంబంధిత అంశాలను పరిశీలించి తక్కువ వర్షపాతం లేదా కరువు పరిస్థితులపై నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఈ మీడియా సమావేశంలో ఇరిగేషన్ సిఈ వాసంతి, ఎస్ఈ ఎం. వెంకటేశ్వర్లు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ శేఖర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ధనసరి పుల్లయ్య, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ 91 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### 91 ఏళ్ల విద్యార్థి ఉద్యమ స్ఫూర్తితో విద్యను కాపాడేందుకు పోరాడుదాం




**కోదాడ, ఆగస్టు -12(( జనం సాక్షి):** 91 ఏళ్ల విద్యార్థి ఉద్యమ స్ఫూర్తితో ప్రభుత్వ విద్యను కాపాడేందుకు పోరాడుదామని అఖిల భారత విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర నాయకులు మేకల శ్రీనివాస్ అన్నారు. ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి తమ్మనబోయిన నరేష్ ఆధ్వర్యంలో వాగ్దేవి జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన విద్యార్థి సంఘం జెండాను మేకల శ్రీనివాస్ ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ 1936 ఆగస్టు 12న ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం, లక్నో నగరంలో ఆవిర్భవించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య 91వ ఆవిర్భావ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్న మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని వారు తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో విద్యార్థులను ఐక్యం చేసి బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన ఏఐఎస్ఎఫ్, నాటి నుంచి ఉచిత, నాణ్యమైన విద్య, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, శాస్త్రీయ దృక్పథం కోసం నిరంతరం పోరాడుతోందన్నారు. చదువుతూ--చదువుకై పోరాడు అనే నినాదంతో విద్యార్థుల హక్కుల కోసం సాగిన 91 ఏళ్ల ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిస్తూ, విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు మరింత బలమైన ఉద్యమాలను నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర ప్రభుత్వం తీసుకువస్తున్న నూతన జాతీయ విద్యా విధానం--2020 ఎన్ఈపీ పేరుతో విద్యా రంగంలో కేంద్రీకరణ, ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణకు మార్గం సుగమం చేసి, పేద--మధ్యతరగతి విద్యార్థులకు విద్యను మరింత భారంగా మార్చే ప్రమాదం ఉందని వారు విమర్శించారు. ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులు పెంచి బలోపేతం చేయాల్సిన సమయంలో విద్యా రంగాన్ని మార్కెట్ శక్తులకు అప్పగించే విధానాలను ఉపసంహరించుకోవాలని, ఉచిత--నాణ్యమైన విద్య, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ సౌకర్యాలను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, షేక్ నాగుల్ మీరా, బి మహేష్ ,నాగేంద్రబాబు, త్రివేణి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సిరికొండ శ్రీనివాస్ నవీన్, గోపి, ఉపేందర్, సుష్మ ,భారతి ,అఫ్రీన్, భాను, శైలజ,మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలి

## బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు, నాగరాజు



**తుంగతుర్తి ఆగస్టు 12 (జనం సాక్షి)**
దేశభక్తి భావాన్ని ప్రతి ఇంటికి చేర్చే మహత్తర కార్యక్రమమే హర్ ఘర్ తిరంగా ఉద్యమం అని అందుకోసమే ప్రతి ఒక్కరూ తమ తమ ఇంటిపై త్రివర్ణ పతాకం ఎగురవేయాలని బిజెపి మండల అధ్యక్షులు నారాయణదాసు నాగరాజు అన్నారు బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, భారతదేశ 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించిన హార్ ఘర్ తిరంగా ఉద్యమం దేశ వ్యాప్తంగా దేశ భక్తి జాతీయ చైతన్యాన్ని మరింత బలోపేతం చేస్తుందన్నారు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రతీ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురావేయడం ద్వారా స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు యువతలో దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించవచ్చని పేర్కొన్నారు, జాతీయ పతాకాన్ని ఎగరవేయడం కేవలం ఒక కార్యక్రమం కాదని దేశంపట్ల మనకున్న గౌరవం భాధ్యతను చాటే జాతీయ కర్తవ్యం అని అన్నారు, మరియు జాతీయ ఐక్యత, సమైక్యత, దేశభక్తి భావాలను మరింత భాలోపేతం చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం అని అన్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలో ఇంటింటికి జాతీయ జెండాలను పంచి ప్రతీ ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని అన్నారు, ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ ఉప్పుల లింగయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ కత్తుల నరేష్,మైనార్టీ నాయకులు రఫిక్,లాలు,మరియు సుధాకర్, రమేష్,నరేందర్,లోకేష్, మధు తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట(జనంసాక్షి):**
ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని 40వ వార్డులో వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. ఈ వైద్య శిబిరంలో ప్రజలకు ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వైద్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, స్థానిక కౌన్సిలర్ కొణతం రాజేష్‌రెడ్డి, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్‌రెడ్డి, నాగుల వాసు, చిలుముల సునీల్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్, నాయకులు మద్దేబోయిన శ్రీనివాస్, నరేందర్ నాయుడు, భూక్యా మహేష్, నరేష్ పిల్లే, వంశీ, వెంకన్న, రాజబాబు, సంపత్, సాయి, సంజయ్, శ్రీను, బషీర్, సైదాబీ, రఫీ, కరుణాకర్, ప్రతాప్, రమేష్, శ్రావణ్, వార్డు ఆఫీసర్ సత్య, వాసన్ లేజర్ కంటి ఆసుపత్రి సిబ్బంది జనార్ధన చారి, శంకర్, నిప్పి తదితరులు పాల్గొన్నారు.



# కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేద కుటుంబాలకు భరోసా

**దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్**

**తహసీల్దార్ కార్యాలయ సిబ్బందితో కలిసి చెక్కులను పంపిణీ**

**చందంపేట ఆగస్టు 12(జనం సాక్షి)**
చందంపేట మండలానికి సంబంధించిన కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ.. పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహానికి ఆర్థిక భరోసా కల్పించడమే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ముఖ్య ఉద్దేశమని అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తోందని తెలిపారు. పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ ఆడబిడ్డల వివాహాలను భారంగా కాకుండా సంతోషకరమైన వేడుకగా మార్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



# వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి

**సూర్యాపేట(జనంసాక్షి):**
సూర్యాపేట పట్టణంలోని 48 వార్డుల్లో నెలకొన్న సమస్యలను దశల వారీగా త్వరలోనే పరిష్కరిస్తామని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. బుధవారం పట్టణంలోని 40వ వార్డులో మున్సిపల్ నిధులు రూ. 5 లక్షలతో చేపట్టనున్న కల్వర్టు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. చిన్న కల్వర్టుల కారణంగా వర్షాకాలంలో వరద నీరు సక్రమంగా వెళ్లక రోడ్లపై నిలిచిపోతుండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో కల్వర్టులను పెద్దవిగా నిర్మించి వర్షపు నీరు సులభంగా వెళ్లేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇటీవల నాగార్జున సాగర్‌లో నిర్వహించిన వరుణ యాగం సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డిని కలిసే అవకాశం లభించిందన్నారు. సూర్యాపేట అభివృద్ధికి అవసరమైన నిధులపై మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో త్వరలో ముఖ్యమంత్రిని కలిసి వివరించనున్నట్లు వెల్లడించారు. మంచినీటి సమస్య, అండర్‌పాస్‌ల సమస్య, నిధుల కొరత సూర్యాపేటలో ప్రధాన సమస్యలుగా ఉన్నాయని పేర్కొన్నారు. ఈ అంశాలపై ముఖ్యమంత్రితో చర్చించి అవసరమైన నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ వెంకటయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, స్థానిక కౌన్సిలర్ కొనతం రాజేష్‌రెడ్డి, కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్‌రెడ్డి, నాగుల వాసు, చిలుముల సునీల్‌రెడ్డి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఎలిమినేటి అభినయ్,నాయకులు మద్దేబోయిన శ్రీనివాస్, నరేందర్ నాయుడు, భూక్యా మహేష్, నరేష్ పిల్లే, వంశీ, వెంకన్న, రాజబాబు, సంపత్, సాయి, సంజయ్, శ్రీను, బషీర్, సైదాబీ, రఫీ, కరుణాకర్, ప్రతాప్, రమేష్, శ్రావణ్, వార్డు ఆఫీసర్ సత్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకాలు చేరాలి



**వలిగొండ, ఆగస్టు 12 (జనం సాక్షి )**
మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి ప్రత్యేక అధికారి జగన్నాథరావు హాజరై, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై సమీక్షించారు. ముఖ్యంగా చేయూత పింఛన్లకు సంబంధించిన అర్హత ప్రమాణాలు, ప్రభుత్వం నిర్దేశించిన వివిధ కేటగిరీలు 1. వితంతువులు, 2. ఒంటరి మహిళ, 3. వికలాంగులు, 4. టాడి టాపర్స్, 5. చేనేత, 6. ఫైలేరియా, 7. డయాలిసిస్, లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన అంశాలపై సమావేశంలో విపులంగా చర్చించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పింఛన్లు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పెన్షన్ కి సంబంధించిన దరఖాస్తులు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శి తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా బ్లాక్ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ ,గ్రామ పంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్ రూపకల్పన, అమలు, గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల ప్రణాళికపై కూడా సంక్షిప్తంగా చర్చించారు. ఈ సమావేశంలో మండల ఎంపీడీవోజి. జలంధర్ రెడ్డి , తహశీల్దార్ జీ దశరథ నాయక్ , కార్యాలయం అధికారులు,కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ ప్రజా భరోసా' అవగాహన సదస్సు..

**మద్దిరాల, ఆగస్టు 12: జనం సాక్షి**
విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకుని, క్రమశిక్షణతో కూడిన ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తుంగతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఉపేందర్ రావు, మద్దిరాల ఎస్ఐ వీరన్న పిలుపునిచ్చారు. బుధవారం మద్దిరాల మండల కేంద్రంలోని సెయింట్ పీటర్స్ పాఠశాలలో విద్యార్థులకు 'పోలీస్ ప్రజా భరోసా' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడి సామాజిక అంశాలపై అవగాహన కల్పించారు. మైనర్లు వాహనాలు నడపరాదని, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని సూచించారు. గంజాయి, ఇతర డ్రగ్స్ వల్ల జరిగే నష్టాలను వివరిస్తూ, వాటికి దూరంగా ఉండాలని హెచ్చరించారు. సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు వహించాలని, గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు.



విద్యార్థినుల రక్షణ కోసం 'పోలీస్ అక్క' కార్యక్రమం ఉందని, ఎలాంటి వేధింపులు ఎదురైనా భయపడకుండా పోలీసులను సంప్రదించాలని ధైర్యం చెప్పారు. బాధితులకు త్వరితగతిన న్యాయం చేసేందుకు ప్రవేశపెట్టిన 'డోర్‌స్టెప్ ఎఫ్ఐఆర్' సేవలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**పాఠశాల విద్యార్థులకు యూనిఫామ్ అందజేసిన సర్పంచ్ తండ మంజుల నరసింహ గౌడ్**

**ఆత్మకూర్ (ఎం) జనం సాక్షి ఆగస్టు (12)**
పల్లెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన విద్యా సంవత్సరం కి గాను విద్యార్థిని విద్యార్థులకు నూతన యూనిఫామ్ దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ శ్రీమతి తండ మంజుల నరసింహ గౌడ్. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాఠశాల చైర్మన్ ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఈవీఎంలతో విద్యార్థుల మాక్ ఎన్నికలు

ఖమ్మం, (జనంసాక్షి) :
శ్రీనగర్ కాలనీలోని స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ పాఠశాలలో విద్యార్థులకు ఎన్నికల విధానం, ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలపై అవగాహన కల్పించేందుకు 'లీడర్ లాంచ్?రెండు వేల ఇరవై ఆరు' పేరుతో విద్యార్థి మాక్ ఎన్నికలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఖమ్మం అదనపు పోలీసు కమిషనర్ బి. రామానుజం ముఖ్య అతిథిగా హాజరై పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు పోలీసు కమిషనర్ రామానుజం మాట్లాడుతూ.. దేశ భవిష్యత్తు విద్యార్థులు, యువత చేతుల్లోనే ఉందన్నారు. విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు విలువను తెలియజేసేందుకు మాక్ ఎన్నికలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు జాతీయ ఎన్నికల విధానంపై ప్రత్యక్ష అవగాహన కల్పిస్తూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో ఎన్నికలు నిర్వహించడం పట్ల పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావు మాట్లాడుతూ విద్యార్థులకు దేశ ఎన్నికల విధానాన్ని పరిచయం చేయడంతో పాటు ప్రజాస్వామ్య విలువలు, బాధ్యత, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడమే కార్యక్రమం ఉద్దేశమన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన విద్యార్థులు అందరితో కలిసిమెలిసి ఉండటం, ఇతరులను గమనించడం, జవాబుదారీతనం, క్రమశిక్షణ వంటి లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. మాక్ ఎన్నికల్లో ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా పోలింగ్ నిర్వహించి విద్యార్థి నాయకులను ఎన్నుకున్నారు. పాఠశాల స్థాయి ప్రధాన విద్యార్థి నాయకుడు, ఉప ప్రధాన విద్యార్థి నాయకుడు, తరగతుల వారీగా తరగతి విద్యార్థి నాయకులను ఎన్నుకున్నారు. ఈ మాక్ ఎన్నికల ప్రక్రియ ద్వారా జాతీయ ఎన్నికల విధానాన్ని అర్థం చేసుకోవడంతో పాటు తమలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందాయని విద్యార్థులు తెలిపారు. కార్యక్రమం నిర్వహించిన పాఠశాల డైరెక్టర్ కొండా శ్రీధర్‌రావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,







ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## జాతీయ సమైక్యతకు కృషి చేయాలి

**200 మీటర్ల త్రివర్ణ పతాకంతో తిరంగ ర్యాలీ**

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలో భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశ ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు బీజేపీ ఆధ్వర్యంలో 200 మీటర్ల త్రివర్ణ పతాకంతో తిరంగ ర్యాలీని బుధవారం ఘనంగా నిర్వహించారు.బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఒంటెద్దు శ్రీనివాస్ రెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి ముఖ్య అతిథులుగా తిరంగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతదేశం అభివృద్ధి, ఆత్మనిర్భరత, జాతీయ ఐక్యత దిశగా ముందుకు సాగుతుందని అన్నారు. పీఎం మోడీ ఇచ్చిన హర్ ఘర్ తిరంగా పిలుపు దేశ ప్రజల్లో దేశభక్తి స్ఫూర్తిని మరింతగా పెంపొందిస్తుందని పేర్కొన్నారు.భారత దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటడం అభినందనీయమని అన్నారు.దేశం కోసం త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకొని, దేశ అభివృద్ధి, జాతీయ సమైక్యత కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు బూర మల్సూర్ గౌడ్, జిల్లా నాయకులు, కార్యకర్తలు,జిల్లా మోర్చాలు,మండల అధ్యక్షులు, నాయకులు, బీజేపీ విభాగాల పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకూ కాంగ్రెస్ నాయకుల 'మార్నింగ్ వాక్'

**○ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఐలన్న ఆదేశాలతో మోటకొండూరులో కార్యక్రమం**

**○ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాల అమలుపై ఆరా**

**○అన్ని గ్రామాల్లో మార్నింగ్ వాక్ నిర్వహించాలి: రఘునాథరాజు**

**మోటకొండూరు, ఆగస్టు 12(జనం సాక్షి):-**
ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు మోటకొండూరు మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు 'మార్నింగ్ వాక్' కార్యక్రమం నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు బుగ్గ కొమురయ్య ఆధ్వర్యంలో నాయకులు గడపగడపకూ తిరిగి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై ప్రజలతో వారు చర్చించారు. ప్రధానంగా ఉచిత కరెంటు, సన్న బియ్యం, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, నూతన పింఛన్ల మంజూరు, సీఎం రిలీఫ్ ఫండ్ తదితర పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు దశలను ఇంటింటికీ తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ లిఖిత మహేందర్, వార్డు సభ్యులు భూమండ్ల సంధ్య మధు, జుకంటి మధు, బుగ్గ సిద్ధులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొల్లూరు యాదగిరి, భూమండ్ల ఇస్తారి, రేగు అశోక్, బాల్ద చిన్న సిద్ధులు, బోట్ల నాగులు, కొల్లూరి రంజిత్, వంగాల బుజ్జి, ఇప్ప



మహేష్ తదితరులు పాల్గొన్నారు.

**అన్ని గ్రామాల్లో నిర్వహించాలి: మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రఘునాథ రాజు....**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుని రఘునాథరాజు మాట్లాడుతూ.. ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో మండలంలోని అన్ని గ్రామాల్లో ఇలాంటి 'మార్నింగ్ వాక్' కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. తెల్లవారుజామునే ప్రజల వద్దకు వెళ్లడం ద్వారా వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవచ్చని, అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు వారికి పూర్తి స్థాయిలో అందుతున్నాయా? లేదా? అనే విషయాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులకు న్యాయం చేయవచ్చని ఆయన సూచించారు.

## మహిళా విద్యావేత్తను దారుణంగా హతమార్చిన దుండగులు

**కొండమల్లేపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి):**



కొడమల్లేపల్లి మండల కేంద్రంలోని నాగార్జున పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ మంగళవారం రాత్రి దారుణ హత్యకు గురయ్యారు. పట్టణంలోని జేబీ కాలనీలో నివాసం ఉంటున్న రూప రెడ్డి (51)ని రాత్రి ఇంట్లో ఎవరు లేని సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు హత్య చేశారు. రూపారెడ్డి తలపై బలమైన వస్తువులతో కొట్టడంతో తీవ్రగాయాలతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. హైదరాబాద్ లోఉన్న ఆమె భర్త ఫోన్ చేయగా రూప ఎంతకు స్పందించకపోవడంతో ఇంట్లో అద్దెకు ఉంటున్న వాళ్లకు కాల్ చేశారు. వారు వెళ్లి చూడగా రూపరెడ్డి రక్తపు మడుగులో పడి ఉన్నారు. సమాచారం అందుకున్న డిఎస్పి శ్రీనివాస్ రావు, సిఐ నవీన్ కుమార్, ఎస్ఐ అజ్మీరా రమేష్ పోలీస్ సిబ్బందితో కలిసి వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని విచారణ జరుపుతున్నట్లు వెల్లడించారు. నిందితుడి ఆచూకీ కోసం పోలీసులు డాగ్ స్క్వాడ్ ను రప్పించి ముమ్మరంగా ఆధారాలు సేకరిస్తున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతురాలి కుమారుడు అభినవ్ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పంట పొలాలే తమ జీవనాధారం

## క్రషర్ మిషన్ మాకొద్దు :రైతన్నల ఆవేదన

**వలిగొండ, ఆగస్టు 12( జనం సాక్షి )**
మండలంలోని పహిల్వాన్‌పూర్ గ్రామంలో పంట పొలాల మధ్య క్రషర్ మిషన్ ఏర్పాటుకు గ్రామపంచాయతీ పాలకవర్గం అనుమతి ఇవ్వడంపై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా క్రషర్‌కు అనుమతి ఎలా ఇస్తారని ప్రశ్నిస్తూ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు.గ్రామంలో ఇప్పటికే మూడుసార్లు సభలు నిర్వహించి క్రషర్ మిషన్ వద్దని గ్రామ ప్రజలు, రైతులు స్పష్టంగా అభ్యంతరం తెలిపినప్పటికీ, తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా గ్రామపంచాయతీ పాలకవర్గం అనుమతి ఇవ్వడం ఏమిటని రైతులు నిలదీశారు.క్రషర్ మిషన్ కారణంగా వెలువడే దుమ్ము, ధూళితో పంటలు దెబ్బతినడంతో పాటు వ్యవసాయ భూములు నాశనమయ్యే ప్రమాదం ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పశువుల ఆరోగ్యంపై కూడా ప్రభావం పడుతుందని, పంట పొలాలే తమ జీవనాధారమని తెలిపారు.మా పంట పొలాలను నాశనం చేసే క్రషర్ మిషన్ మాకు వద్దు. రైతుల అభ్యంతరాలను పట్టించుకోకుండా అనుమతి ఇవ్వడం సరికాదు అని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి క్రషర్ అనుమతులను పరిశీలించి రైతుల ప్రయోజనాలను కాపాడాలని వారు కోరారు.ఈ ఆందోళన కార్యక్రమంలో ఎలిమినేటి జంగారెడ్డి, శ్రీశైలం రెడ్డి, సత్తిరెడ్డి సునీత, మల్లారెడ్డి కలమ్మ, వెంకట్ రెడ్డి విమల, మోహన్ రెడ్డి పద్మ, శ్రీనివాస్ రెడ్డి, అంజమ్మ, బుచ్చిరెడ్డి లక్ష్మి, దుబ్బ రమేష్, బాల నర్సమ్మ, పల్లపు అంజమ్మ, శీను కనకమ్మ, సత్తిరెడ్డి వెంకట్ రెడ్డి, జంగారెడ్డి, మిటకానికి కిరణ్ రెడ్డి, దుర్గమ్మ, సరిత, శారద, వట్టిపల్లి స్వామి, పైల మోహన్ రెడ్డి, పైల మల్లమ్మ, పల్లపురి రాములు, యాదయ్య, జలంధర్ రెడ్డి, వెంకట్ రెడ్డి అండమ్మ, లక్ష్మమ్మ, వనగంటి నరేష్, బండారి లక్ష్మమ్మ, ఏనుగు లింగారెడ్డి, మద్ది పుట్టారెడ్డి, భారతమ్మ, శ్యామల



రమేష్, శైలజ, సుజాత, పల్లపు నరసింహా, పద్మ, మంగమ్మ తదితర రైతులు పాల్గొన్నారు.

# భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఆవిర్భవించిన ఏకైక విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్

**మధిర, ఆగస్టు 12 (జనంసాక్షి) :**
91 ఏళ్ల విద్యార్థి ఉద్యమ స్ఫూర్తితో... ప్రభుత్వ విద్యను కాపాడేందుకు పోరాడుదామని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ పిలుపునిచ్చారు. ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మధిర నియోజకవర్గ సమితి ఆధ్వర్యంలో మధిర ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఉన్న ఏఐఎస్ఎఫ్ దిమ్మె వద్ద ఏఐఎస్ఎఫ్ జెండాను పడుపల్లి లక్ష్మణ్ ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్రం మా జన్మ హక్కు అంటూ స్వాతంత్రం కోసం జరిగిన సంగ్రామంలో ఉద్యమించిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ 12 ఆగస్టు 1936న ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రం, లక్నో నగరం బెనారస్ విశ్వవిద్యాలయంలో ఆవిర్భవించిన అఖిల భారత విద్యార్థి సమాఖ్య 91వ ఆవిర్భావ దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా నిర్వహించుకుంటున్న మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని వారు తెలిపారు. స్వాతంత్ర్యోద్యమ కాలంలో విద్యార్థులను ఐక్యం చేసి బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడిన ఏఐఎస్ఎఫ్, నాటి నుంచి ఉచిత, నాణ్యమైన విద్య, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్యం, శాస్త్రీయ దృక్పథం కోసం నిరంతరం పోరాడుతోందన్నారు.




ప్రభుత్వ విద్యాసంస్థలకు నిధులు పెంచి బలోపేతం చేయాల్సిన సమయంలో విద్యా రంగాన్ని మార్కెట్ శక్తులకు అప్పగించే విధానాలను ఉపసంహరించుకోవాలని, ఉచిత?నాణ్యమైన విద్య, స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, హాస్టల్ సౌకర్యాలను పటిష్టం చేయాలని డిమాండ్ చేశారు . ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ స్ఫూర్తితో దేశవ్యాప్తంగా విద్యార్థులు ఐక్యమై నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా, ప్రభుత్వ విద్య పరిరక్షణ కోసం ఉద్యమించాలని, పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మధిర నియోజకవర్గ నాయకులు మణికంఠ మండల కన్వీనర్ సుశాంత్, పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్ కమిటీ ఉపాధ్యక్షులు అశోక్ అక్బర్ హుస్సేన్ జస్వంత్ రిత్విక్ సుమన్,హరీష్, చరణ్, అనురాగ్, గణేష్, రోహిత్, యోగేంద్ర, హర్ష, సాహిల్, విధ్వాన్, సూర్యతేజ, ప్రదీప్, అభిషేక్, శ్రీగణేష్, అఖిల్, సాయి చరణ్, సాయి ప్రణవ్, మనిదీప్, రవళి, కీర్తన, ఫాతిమా, రమ్య, రేణుక విద్యార్థులు పాల్గొన్నారు.

## పనులను పరిశీలించిన సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్

ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 12 (జనం సాక్షి)
ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్, రోడ్ నంబర్ 10, శ్రీరామ్ నగర్ నందు వివిధ ఎల్.ఆర్.ఎస్, మున్సిపల్ జనరల్,సుడా, అర్బన్ డెవలప్మెంట్‌ఇన్ఫ్రాస్ట్రక్చర్ నిధుల ద్వారా మొత్తం రూ. నాలుగు కోట్ల 15 లక్షల 60000 వేల తో చేపడుతున్న అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ పరిశీలించారు.
సంబంధిత మున్సిపల్, సుడా అధికారులతో కలిసి 18వ డివిజన్‌లో పర్యటించి నూతనంగా నిర్మిస్తున్న సీసీ కాలువలు, కల్వర్టులు, సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.
అనంతరం డివిజన్ లో రోడ్ల పై అక్రమంగా నిర్మించుకున్న ర్యాంపులు, దుకాణాలను,వెంటనే తొలగించాలని సంబంధిత టౌన్ ప్లానింగ్ టి.పి.ఎస్ మరియు టి.పి.బి.ఓ లకు ఆదేశించారు× నూతనంగా నిర్మించే కాలువలకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని విద్యుత్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులను సమన్వయంతో చేపట్టి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. అలాగే డివిజన్ మాజీ కార్పొరేటర్ మరియు డివిజన్ నాయకులు విజ్ఞప్తి మేరకు కాల్వకట్ట పై నివసించే పేద కుటుంబాల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం చేసే విధంగా సహకారం అందిస్తానని అన్నారుఈ పర్యటనలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు, సిటీ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి,నగర మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, మాజీ కార్పొరేటర్ మందడపు లక్ష్మి మనోహర్, కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య,మాజీ కార్పొరేటర్ సీనియర్ నాయకులు కమర్తపు మురళి,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ గౌస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు హుస్సేన్,మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యానవన అధికారి బెల్లం రాధిక,సుడా, ఇంజినీరింగ్ ఇంచార్జ్ ఈ.ఈ మురళి,డి.ఈ శ్రీనివాస్, ఏ.ఈ.నరేంద్ర తేజ, షామా, టౌన్ ప్లానింగ్ టీ.పీ.ఎస్ రోజా రెడ్డి,టి.పి.బి.ఓ దివ్య,శానిటేషన్ విభాగాల అధికారులు మరియు 18 వ డివిజన్ ముఖ్య నాయకులు కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు..



## మూడు నెలలుగా వేతనాల్లేవు.. తాగునీటి సరఫరా నిలిచిపోయింది..


### కార్మికుల బకాయిలు చెల్లించి నీటి సరఫరా పునరుద్ధరించాలి: మాలమహానాడు..

**అశ్వాపురం ఆగస్టు 12 (జనంసాక్షి):**
రథం గుట్ట డబ్ల్యూ టి పి లో పనిచేస్తున్న మిషన్ భగీరథ కాంట్రాక్ట్ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంపై మాలమహానాడు జిల్లా కార్యదర్శి సంసోన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బకాయి వేతనాలు, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కార్మికులు విధులు బహిష్కరించి ధర్నాకు దిగడంతో తాగునీటి సరఫరా నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కార్మికులకు మూడు నెలలుగా జీతాలు ఇవ్వకుండా విధులు కొనసాగించాలని కోరడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు వెంటనే స్పందించి బకాయి వేతనాలు చెల్లించాలని, కార్మికుల సమస్యలను పరిష్కరించి తాగునీటి సరఫరాను తక్షణమే పునరుద్ధరించాలని మాలమహానాడు తరపున డిమాండ్ చేశారు.

## రెండెకరాల 26 గుంటలకు పరిహారం ఇవ్వలేక పనులు ఆపేస్తారా?

### వారం రోజుల్లో మారేళ్లపాడు పనులు పూర్తి చేయాలి: మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి.

అశ్వాపురం ఆగస్టు 12 (జనంసాక్షి ):



మారేళ్లపాడు పనులు నత్తనడకన సాగడంపై మాజీ సర్పంచ్ మర్రి మల్లారెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. కేవలం రెండెకరాల 26 గుంటల భూమికి పరిహారం చెల్లించడంలో జాప్యం కారణంగా పనులు ఆలస్యమవుతున్నాయని ఆరోపించారు. ఆగస్టు 15 నాటికి మారేళ్లపాడు ద్వారా తుమ్మలచెరువుకు నీరందించి ఖరీఫ్ పంటలకు సాగునీరు ఇస్తామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారని గుర్తుచేశారు. గడువు సమీపిస్తున్నా పనులు వేగవంతం కాకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే పరిహారం చెల్లించి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వారం రోజుల్లో ఆయకట్టుకు నీరు అందించాలని డిమాండ్ చేశారు. లేదంటే మండల రైతాంగంతో కలిసి ఉద్యమిస్తామని మల్లారెడ్డి హెచ్చరించారు.

## విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ

**చిలుకూరు, ఆగస్టు 12 (జనంసాక్షి):**



మండలంలోని పాలెఅన్నారం ఉన్నత పాఠశాల విద్యార్థులకు నలభై ఎనిమిది వేల రూపాయల విలువగల క్రీడా దుస్తులు అందించడం చాలా అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పిల్లుట్ల వీరస్వామి అన్నారు. ఈ సంధర్భంగా దాతలు శ్రీకృష్ణ జ్యువెలర్స్ యజమాని చేపూరి స్వాతి, రిటైర్డ్ ఏఎస్ఐ పల్లా భద్రారెడ్డి చేతుల మీదుగా క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండవ జయమ్మ, ఎఎపిసి చైర్మన్ నాగలక్ష్మి, ఉపాధ్యాయులు సీతారాం రెడ్డి,అనంతరెడ్డి, ప్రసాద్, శ్రీనివాసరెడ్డి, వీరబాబు, శాంతా సునీత కుమారి, కాశీనాథ్, రామ నరసింహారావు, మల్లేశ్వరరావు, జగన్మోహన్, నాగేశ్వరరావు, ఆసిఫ్, స్వరూప, తదితరులు పాల్గొన్నారు.




# సామాజిక ప్రగతికి విద్య నే కీలకం

**ఖమ్మం కార్పొరేషన్, ఆగస్టు 12 ( జనం సాక్షి )**
మనుషుల ఆలోచనా విధానాన్ని, సమాజ చైతన్యాన్ని, దేశ సామాజిక అభివృద్ధిని ప్రభావితం చేసే శక్తి విద్యకు మాత్రమే ఉందని పి డి యస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. ఖమ్మం పట్టణం ఎస్ఆర్‌డ బిజీఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో పిడిఎస్యు ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు ఎదుర్కొనే సవాళ్లు అనే అంశంపై పి డి యస్ యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు టి లక్ష్మణ్ అధ్యక్షతన సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంపాటి పృథ్వీ పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేస్తూ మార్కెట్ వస్తువుల లాగా అంగట్లో పెట్టి అమ్ముకుంటున్నా పాలక ప్రభుత్వాలకు ఏమాత్రం చలనం లేకపోవడమే కాకుండా ప్రభుత్వ విద్యారంగాన్ని తీవ్రమైన సంక్షోభంలోకి నెట్టివేశారని ఇది దేశ భవిష్యత్తుకు ప్రమాదకరమని అన్నారు. విద్య పట్ల పాలక ప్రభుత్వాలు నిర్లక్ష్యం విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు. విద్య అనేది ప్రతి పౌరుడి హక్కు. దేశ అభివృద్ధికి, సామాజిక ప్రగతికి నాణ్యమైన విద్య అత్యంత కీలకం అని అన్నారు. కానీ ప్రభుత్వ విద్యారంగం అనేక సమస్యలను ఎదుర్కొంటోందని సమస్యలను పరిష్కరించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమవుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంతో ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, పెరుగుతున్న ఫీజులు, ప్రైవేటు విద్యాసంస్థల నియంత్రణ లోపం, స్కాలర్‌షిప్‌లు ,ఫీజు రీయింబర్స్‌మెంట్‌లో జాప్యం వంటి సమస్యలు విద్యార్థులపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి అని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఎందుకంటే విద్యార్థి భవిష్యత్తు దేశ భవిష్యత్తుతో ముడిపడి ఉందని విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేయడం అంటే భవిష్యత్ విద్యార్థి తరాన్ని దెబ్బతీయడమే అని అన్నారు. విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించి, అందరికీ సమానమైన, నాణ్యమైన విద్య అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ జిల్లా నాయకులు తిమ్మిడి రఘు, సురేష్ , హరినాయక్ ,యశ్వంత్, మనీష్,విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## సిపి ఎం నేత సీతారాం ఏచూరి జయంతి వేడుకలు

**పెనుబల్లి, ఆగస్ట్ 12(జనం సాక్షి )**
సిపిఎం ఆల్ ఇండియా జాతీయ మాజీ కార్యదర్శి కామ్రేడ్ సీతారామ్ ఏచూరి 74వ జయంతివేడుకలు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం వి ఎం బంజర్ లో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యులు చలమాల విట్టల్ రావు పూలమాలవేసి నివాళులర్పించారు. పేద ప్రజల అభ్యున్నతి కోసం, సబ్బండవర్గాల సమస్యల పరిష్కారం కోసం తన జీవితాంతం కృషి చేసిన ఏచూరి మహా మనిషి అన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు, మండల కమిటీ సభ్యులు సండే సత్యం, మిట్టపల్లి నాగమణి, మర్రి రజిని, తడికమళ్ళ సునీత, వంగ స్వామి, కలకోట వెంకటేశ్వరరావు, పిట్టల లక్ష్మి, మాదాసు నాగేశ్వరి పాల్గొన్నారు.





# ఘనంగా జాతీయ గ్రంథాలయ దినోత్సవం

**గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్. ఆర్ .రంగనాథన్ జయంతి**

**జ్ఞానానికి నిలయమే గ్రంథాలయం... ప్రిన్సిపల్ నళిని శ్రీ**

**బోనకల్ ,ఆగస్టు 12 (జనం సాక్షి):**
ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని , ఎస్ .ఆర్ రంగనాథన్ 134 జయంతి నీ స్థానిక బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ లింగం నేని నళిని శ్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గ్రంథాలయం అనేది కేవలం పుస్తకాలు ఉండే ప్రదేశం కాదు. అది జ్ఞానానికి నిలయం, విజ్ఞానాన కి కేంద్రం, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకం. ఒక మంచి పుస్తకం మనకు మంచి స్నేహితుడిగా ఉంటుంది మనకు తెలియని విషయాలను పుస్తకాలు తెలియజేస్తాయి. మన ఆలోచన శక్తిని పెంచుతాయి. మంచి చెడులను గుర్తించే వివేకాన్ని కలిగిస్తాయి. చరిత్ర తెలుసుకోవడానికి విజ్ఞానాన్ని అభివృద్ధి చేసుకోవడానికి ప్రపంచాన్ని అర్థం చేసుకోవడానికి పుస్తకాలు ఎంతో సహాయపడతాయి అని తెలియజేశారు. కళాశాల గ్రంథ పాలకులు అనుముల మోహన్ మాట్లాడుతూ ఈరోజు ఎస్ఆర్ రంగనాథన్ 134వ జయంతి జరుపుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఆయన కృషి ఫలితంగానే మన భారత దేశంలో గ్రంథాలయాలు ఏర్పడ్డాయి అని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థులు జీవితంలో గ్రంథాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. పాఠ్యపుస్తకాలతో పాటు సాహిత్యం, చరిత్ర, విజ్ఞాన శాస్త్రం, పోటీపరీక్షలు సంబంధించిన పుస్తకాలు, జీవిత చరిత్రలు, వార్తాపత్రికలు ముఖ్యమైన మ్యాగజైన్లు చదవడం ద్వారా మన జ్ఞానాన్ని విస్తృతం చేసుకోవచ్చు. ప్రస్తుతం మొబైల్ ఫోన్లు సోషల్ మీడియా మన జీవితంలో భాగమయ్యాయి, వాటిని పూర్తిగా దూరం చేసుకోవాల్సిన అవసరం లేదు. కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంతో పాటు పుస్తకానికి కూడా ప్రతిరోజు కొంత సమయం కేటాయించాలి అని అన్నారు. తర్వాత లైబ్రరీ యన్ మోహన్ సార్ ని ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అంతోటి. తిరుపతి రావు, కళాశాల సిబ్బంది పంభి.లక్ష్మీకాంతం,వున్నాం. రామకృష్ణ, మొగిలి.రమేష్, సారా రాజేంద్ర, తగరం. యశోద, యూ డి సి మదర్ సాహెబ్, జశ్వంత్, బుజ్జమ్మ, అరుణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# ఘనంగా యూత్ కాంగ్రెస్ లీడర్ ధారా రాజీవ్ జన్మదిన వేడుకలు

**కల్లూరు ఆగస్టు 12(జనంసాక్షి)**
మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ నాయకులు ధారా రాజీవ్ జన్మదిన వేడుకలను కల్లూరు పట్టణంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. యువ నాయకుడు ధారా రాజీవ్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశా రు. అనంతరం రాజీవ్ తన పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసిప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు రొట్టెలు పండ్లను అందజేశారు .ఈ కార్యక్రమంలో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్, కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి , సంతాన వేణుగోపాల స్వామి ఆలయచైర్మన్ ధారా రంగా ,కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఉస్మాన్ , బొప్పన శ్రీనాథ్ తక్కెళ్ళపాటి దుర్గాప్రసాద్, షేక్ బాజీ శ్రీ లం కృష్ణారెడ్డి, షేక్ అఫ్రోజ్ పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎస్ ని రద్దుచేసి ఓపిఎస్ ను వెంటనే అమలు చేయాలి

**మండల తాసిల్దార్ కి మెమోరాండం అందజేత**

**టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు,టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హాతిరామ్**

**ఆళ్లపల్లి ఆగస్టు12( జనంసాక్షి)**
మండల కేంద్రంలోని ఉపాధ్యాయుల హక్కుల అమలు కొరకు ఉపాధ్యాయ పోరాట కమిటీ యు ఎస్ పి.సి ఆధ్వర్యంలో మండల తాసిల్దార్ ఉమారాని కి మమోరాండం అందజేత.ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగ రాంబాబు,టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఇస్లావత్ హతిరామ్,మాట్లాడుతూ సిపిఎస్ ని రద్దు చేసి ఓ పి ఎస్ ను వెంటనే అమలు చేయాలని దీనిపై ప్రభుత్వం వెంటనే దిగి రావాలని లేదంటే ఉద్యమం ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు ఉపాధ్యాయ సంఘాలు నల్ల బ్యాడ్జీలతో వెళ్లి ఆళ్లపల్లి మండల తాసిల్దార్ ఉమారాని కి మెమోరాండం అందజేశామని తెలిపారు పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకొని(1-7-2023)నుండి అమలు చేయాలని అన్నారు ఉపాధ్యాయుల పెన్షన్లు పెండింగ్లో ఉన్న ఆరు విడుదల డిఏలు వెంటనే విడుదల చేయాలని తెలిపారు.పాఠశాలల మూసివేత 27 వేల నుండి నాలుగు వేల వరకు కుదింపు,ఆలోచనలు వెంటనే విరమించుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు జీవో నెంబర్ 25న సవరించాలని 40 మంది విద్యార్థులు ఉన్న ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక టీచర్ ఉండాలని తెలిపారు నల్ల బ్యాడ్జిలు ధరించి ఉపాధ్యాయ హక్కులు అమలు చేసే వరకు విధులకు హాజరవుతామని అన్నారు తెలంగాణ ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న చీమకుట్టనట్టు వ్యవహరిస్తున్నారని ఇంకా ఏమాత్రం సహించబోమని ఉపాధ్యాయ పోరాట కమిటీ? యు.ఎస్.పి.సి యూనియన్ ఆధ్వర్యంలో భవిష్యత్ కార్యాచరణ ఎలా ఉంటుందో ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు సీనియార్టీ ప్రకారం ఉపాధ్యాయులందరికీ పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ అవకాశం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు అగ్గి రామకృష్ణ,ఉపాధ్యాయ సంఘాల నాయకులు రామయ్య,రామకృష్ణ, రామచందర్,బద్రు,బావ్ సింగ్,వెంకటేశ్వర్లు, వీరన్న,రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేట్ మతోన్మాద శక్తులకు వ్యతిరేక పోరాటమే ఏచూరికి నిజమైన నివాళి

**ఖమ్మం, ఆగస్టు 13 (జనంసాక్షి):**
సీతారాం ఏచూరి ఆశయాలను కొనసాగిస్తూ కార్పొరేట్, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా పోరాడటమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని సీపీఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. సీతారాం ఏచూరి 74వ జయంతి సందర్భంగా ఖమ్మంలోని సుందరయ్య భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే అభ్యుదయ భావాలతో ఎస్ఎఫ్ఐ ఉద్యమంలో కీలకంగా పనిచేసిన ఏచూరి, జేఎన్‌యూ అధ్యక్షుడిగా, ఎస్ఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడిగా, సీపీఎం కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, పార్టీ అఖిల భారత ప్రధాన కార్యదర్శిగా, రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు.కార్పొరేట్ అనుకూల, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేయడంలో, ప్రజా హక్కుల కోసం పోరాడటంలో ఏచూరి కీలక పాత్ర పోషించారని అన్నారు. ఉపాధి హామీ, సమాచార హక్కు, అటవీ హక్కులు, మహిళల రిజర్వేషన్ వంటి చట్టాల కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన మరణం కమ్యూనిస్టు ఉద్యమానికి, దేశ ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ, ఏచూరి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, బండి రమేష్, కళ్యాణం వెంకటేశ్వరరావు, మాచర్ల భారతి, బుగ్గవీటి సరళ తదితరులు పాల్గొన్నారు.



# వంగవీడు-రాయన్నపేట బీటీ రోడ్డు పనులను పరిశీలించి కాంగ్రెస్ నాయకులు

**మధిర, ఆగస్టు 12 (జనంసాక్షి) :**
మధిర నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మరియు విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క చేస్తున్న కృషి ఫలితంగా మధిర నియోజకవర్గం అభివృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందని మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయ్‌కుమార్ అన్నారు.వంగవీడు?రాయన్నపేట బీటీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి గ్రామానికి నాణ్యమైన బీటీ రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు.వంగవీటి నుంచి రాయన్నపేట వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి, వైరా నదిపై బ్రిడ్జి నిర్మాణానికి రూ.33 కోట్ల భారీ నిధులు మంజూరు చేసి, పనులను వేగవంతం చేయడం ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రత్యేక చొరవకు నిదర్శనమన్నారు.ఈ కార్యక్రమంలోచావా వేణు గ్రామ సర్పంచ్ సిద్ధిపోగు ప్రసాద్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరి సత్యనారాయణ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ నాయకులు ఓబుల లక్ష్మారెడ్డి, ఐలూరి జనార్దన్ రెడ్డి, బండి వెంకటేశ్వర్లు, దర్శి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్లపై పశువులను వదిలితే యజమానులపై చర్యలు

కల్లూరుఆగస్టు 12(జనం సాక్షి)
కల్లూరు పట్టణంలోని ప్రధాన రహదారులు, అంతర్గత రహదారులలోనివీధుల్లో పశువులను వదిలి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించవద్దని మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణారెడ్డి సంబంధిత పశువుల యజమానులకు సూచించారు
రోడ్లపై పశువులు సంచరించడం వల్ల ట్రాఫిక్‌కు అంతరాయం కలగడంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని కమిషనర్ వెల్లడించారు. రోడ్లపై పశువులను వదలడం, అంతర్గత రహదారులపై పశువులను కట్టి వేస్తున్న కుటుంబాలను కమిషనర్ నేరుగా కలిసి, రోడ్లపై సంచరించే పశువులను వెంటనే తమ ఇంటి ఆవరణలో కట్టివేసుకోవాలని పశువుల యజమానులకు సూచించారు.
ఇకపై రోడ్లపై పశువులను వదిలితే మున్సిపల్ నిబంధనల ప్రకారం జరిమానాలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.
ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పశువుల యజమానులు బాధ్యతగా వ్యవహరించాలని, పట్టణంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా సహకరించాలని కోరారు.



# రూరల్ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

### ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణీంద్ర

**ఖమ్మం రూరల్, ఆగష్టు 12(జనంసాక్షి):**
సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణీంద్ర మాట్లాడుతూ సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల మాటలు నమ్మి వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని సూచించారు. ప్రస్తుతం సైబర్ నేరగాళ్లు రోజుకో కొత్త పద్ధతిలో ప్రజలను మోసం చేస్తున్నారని ముఖ్యంగా బ్యాంకు అధికారులు, పోలీసు అధికారులు, టెలికాం సిబ్బంది పేరుతో ఫోన్ చేసి ఓటీపీ, ఏటీఎం పిన్, బ్యాంకు వివరాలు అడగడం, వాట్సాప్ లేదా ఇతర సామాజిక మాధ్యమాల్లో ఉద్యోగాలు, బహుమతులు, లోన్ల పేరుతో లింకులు పంపి డబ్బులు వసూలు చేయడం, డిజిటల్ అరెస్టు పేరుతో భయపెట్టి నగదు బదిలీ చేయించడం వంటి మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా నిలిచి పోతుందని లేదా పోలీసు కేసు నమోదైందని బెదిరించినప్పుడు భయపడకుండా సంబంధిత అధికారులను నేరుగా సంప్రదించాలని తెలిపారు. అనుమానాస్పద లింకులపై క్లిక్ చేయకూడదని, ఓటీపీ లేదా పాస్‌వర్డ్‌లను ఎవరికీ చెప్ప కూడదని సూచించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా సంబంధిత సైబర్ క్రైమ్ విభాగానికి సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండటం ద్వారా సైబర్ నేరాలను చాలా వరకు అరికట్టవచ్చని పేర్కొన్నారు. ఈ సదస్సు ద్వారా సైబర్ నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించి, ప్రజల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమం లో రూరల్ సీఐ ముష్క రాజు తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి

### సిఐటియు జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్..

**ఖమ్మం రూరల్, ఆగష్టు 12:(జనం సాక్షి )**
ఏదులాపురం మున్సిపాలిటీలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని ప్రధాన కూడళ్ళు అయిన వరంగల్ క్రాస్ రోడ్డు,నాయుడు పేట జంక్షన్( రామ్ లీలా ఫంక్షన్ హాల్ దగ్గర )ల వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ సీఐటీయూ ఏదులాపురం మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు షేక్బషీరుద్దీన్ మాట్లాడుతూ ఖమ్మం నగరానికి అనుకుని ఉండటం,వరంగల్ మరియు హైదరాబాద్ నగరాలకు వెళ్ళడానికి ఇదే ప్రధాన రహదారి కావడంతో రహదారులు, కూడళ్ల వద్ద నిత్యం వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతోందని ముఖ్యంగా ఉదయం, సాయంత్రం వేళల్లో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు కస్తాల ఆంటోనీ,ఏటుకూరి ప్రసాద్,పుల్లయ్య, కుమ్మరి కుంట్ల శ్రీను, గోవిందు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



## లిటిల్ కాజ్ సొసైటీ ఆధ్వర్యంలో దుస్తుల పంపిణీ

**మణుగూరు, ఆగష్టు 12 (జనంసాక్షి):**
మారుమూల ఆదివాసీ ప్రాంతాల్లోని ప్రజలకు అండగా నిలుస్తూ, విద్య, ఆరోగ్యం, మానవతా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని లిటిల్ కాజ్ సొసైటీ నిదానపల్లి ప్రసాద్అన్నారు. బుధవారం మణుగూరు మండలంలోని బుడుగుల ఆదివాసీ గ్రామంలో దుస్తుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...మారుమూల అటవీ ప్రాంతంలోని బుడుగుల ఆదివాసీ గ్రామంలో 33 కుటుంబాలకు దుస్తుల పంపిణీ చేయడం జరిగింది. అనంతరం గ్రామస్థులకు కాలానుగుణంగా వచ్చే వ్యాధులు, వాటి నివారణ చర్యలు, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశు భ్రత ఆరోగ్య జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.రహదారి సౌకర్యాలు సరిగా లేకపోవడం వల్ల ప్రభుత్వ సేవలు, వైద్యం విద్య ఇతర అత్యవసర సదుపాయాలను అందుకోలేక పోతున్నారు. దీనివల్ల మారుమూల గ్రామాల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలుసుకొని మా సొసైటీ ఆధ్వర్యంలో సేవా నిర్వహించటం జరిగిందని తెలిపారు.మారుమూల ఆదివాసీ ప్రాంతాల్లోని ప్రజలకు అండగా నిలుస్తూ, విద్య, ఆరోగ్యం, సామాజిక అభివృద్ధి మానవతా సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని లిటిల్ కాజ్ సొసైటీ ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిటిల్ కాజ్ సొసైటీ డైరెక్టర్ నిదానపల్లి ప్రసాద్, కో-ఆర్డినేటర్ పడిగ నారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాం ఏచూరి జయంతి వేడుకలు

**ఖమ్మం రూరల్, ఆగష్టు 12(జనం సాక్షి):**
భారత కమ్యూనిస్టు ఉద్యమంలో విశిష్ట నాయకుడిగా, సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శిగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా వరంగల్ క్రాస్ రోడ్డులోని సిపిఎం పార్టీ పాలేరు డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి తన జీవితాంతం కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, విద్యార్థులు, యువత, మహిళల హక్కుల కోసం పోరాడారని పేర్కొన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సామాజిక న్యాయం, సమానత్వ పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు.కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను, మతోన్మాద రాజకీయాలను, కార్పొరేట్ అనుకూల విధానాలను వ్యతిరేకిస్తూ ప్రజా ఉద్యమాలను బలోపేతం




చేయడంలో సీతారాం ఏచూరి కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే సీతారాం ఏచూరికి అందించే నిజమైన నివాళి అని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు షేక్ బషీరుద్దీన్ జిల్లా కమిటీ సభ్యులు ఊరట సుదర్శన్ రెడ్డి, ఖమ్మం మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు,పాలేరు డివిజన్ ప్రజా నాట్య మండలి కార్యదర్శి నందిగామ కృష్ణ,రైతు సంఘం అధ్యక్షులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, పార్టీ మండల నాయకులు మల్లెబోయిన రాజశేఖర్, పొన్నం వెంకటరమణ, అనీష్,పగిడిపల్లి ఉపేందర్, గుంటి వెంకన్న, పుల్లయ్య,కస్తాల ఆంటోనీ, కుమ్మరి కుంట్ల శ్రీను, నాగరాజు, సరస్వతీ, నాగమ్మ భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతిని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం కార్పొరేషన్, ఆగష్టు- 12 ( జనం సాక్షి )**



ప్రభుత్వం పేద కుటుంబాలకు గౌరవప్రదమైన జీవనాన్ని అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.బుధవారం ఖమ్మం నగర పరిధిలోని వెలుగుమట్ల ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో సందర్శించి నిర్మాణ పనులను తనిఖీ చేశారు. ఇంటి నిర్మాణాలు చేపడుతున్న లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు, నిర్మాణ దశల వివరాలను తెలుసుకున్నారు. నిర్మాణ పనుల్లో ఎదురవుతున్న ఇబ్బందులపై ఆరా తీసి, వాటి పరిష్కారానికి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఇండ్లు ఇండ్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ నిర్మాణ దశలో ఉన్న ఇళ్లను ఒక్కొక్కటిగా పునాదుల నిర్మాణం, గోడల నిర్మాణం, స్లాబ్ పనులు, పైకప్పు పనులు, తుదిదశ పనుల పురోగతిని పరిశీలించారు. ప్రతి ఇంటి నిర్మాణం నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా అధికారులు పర్యవేక్షించాలని, లబ్ధిదారులకు అవసరమైన సాంకేతిక సూచనలు అందిస్తూ నిర్మాణాలు వేగంగా పూర్తయ్యేలా సహకరించాలని హౌసింగ్ శాఖ అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, ఖమ్మం అర్బన్ తహసీల్దారు జయచంద్ర, ఈఈ జగ్గారావు, హౌసింగ్ ఏఈలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అడవిమల్లెల గురుకుల పాఠశాలను పరిశీలించిన సబ్ కలెక్టర్

**పెనుబల్లి, ఆగస్ట్12(జనం సాక్షి )**



పెనుబల్లి మండలం అడివిమల్లెల గురుకుల పాఠశాలను బుధవారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల, వసతి గృహంలోని పరిస్థితులను పరిశీలించి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భద్రతా ఏర్పాట్లు, పారిశుద్ధ్య పరిస్థితులపై వివరాలు తెలుసుకున్నారు.విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఎలుకల నిర్మూలనకు తక్షణమే సమగ్ర చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహం, ఇతర ప్రాంతాల్లో ఎలుకలు ప్రవేశించకుండా దెబ్బతిన్న మెష్‌లను వెంటనే మరమ్మతు చేయాలని, అవసరమైన చోట కొత్త మెష్ ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే పాఠశాల, వసతి గృహ ప్రాంగణాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, చెత్తను ఎప్పటికప్పుడు తొలగించి, క్రమం తప్పకుండా కంట్రోల్ చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, అవసరమైన అన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి స్పష్టం చేశారు.ఎలుకల నిర్మూలన, మెష్ మరమ్మతులు తదితర అవసరమైన పనులను వెంటనే పూర్తి చేసి, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

## 45వ డివిజన్ సమస్యలు పరిష్కరించండి

### మేయర్ కు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్ నరేష్

**కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు12 (జనం సాక్షి):**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాల్వంచ పట్టణంలోని 45 వా డివిజన్ సమస్యలు పరిష్కరించాలని బుధవారం కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజావాణి కార్యక్రమంలో మేయర్ గణేష్ , కమిషనర్ ను 45వ డివిజన్ కార్పొరేటర్ నరేష్ కలిసి వినతిపత్రం సమర్పించి సమస్యలు వివరించారు. డివిజన్ లోని ప్రధానమైన సమస్యలు పరిష్కరించాలని కోరారు. వీధిలైట్లు, డ్రైనేజ్ వ్యవస్థ సీసీ రోడ్లు కొన్నిచోట్ల లేవని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని వారికి వివరించారు.



# ప్రజల సౌకర్యమే లక్ష్యంగా అశ్వాపురం తహసీల్దార్ ప్రత్యేక శ్రద్ధ..

**అశ్వాపురం ఆగస్టు 12 (జనంసాక్షి):** అశ్వాపురం మండల రెవెన్యూ కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తహసీల్దార్ సూర్య ప్రకాష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దే పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు.వర్షాకాలం కావడంతో దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కార్యాలయం చుట్టూ పేరుకుపోయిన చెత్తాచెదారం, పిచ్చిమొక్కలను తొలగించి పరిసరాలను శుభ్రం చేయించారు. దోమల నివారణ కోసం బ్లీచింగ్ తదితర పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ప్రజలు కార్యాలయానికి వచ్చినప్పుడు పరిశుభ్రమైన వాతావరణంలో తమ పనులు సులభంగా పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకుంటున్నారు.కేవలం పంద్రాగస్టు వేడుకల కోసమే కాకుండా, ప్రజల ఆరోగ్యం మరియు సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని కార్యాలయాన్ని ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తహసీల్దార్ సూర్య ప్రకాష్ తెలిపారు. కార్యాలయ పరిసరాలను సుందరంగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి కార్యాలయ



పరిసరాల పరిశుభ్రతపై తహసీల్దార్ తీసుకుంటున్న చర్యలపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




## గ్రంధాలయాలు ప్రతి ఒక్కరికి విజ్ఞానాన్ని అందించే భాండాగారాలు

### - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జాన్ మిల్టన్

**భద్రాచలం ఆగస్టు 12 (జనంసాక్షి)**

పాఠకులకు, విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు గ్రంథాలయాలు విజ్ఞానంతో పాటు దేశంలో జరిగే ప్రతి విషయాన్ని తెలియజేసే విజ్ఞాన భాండాగారాలని ప్రతి ఒక్కరూ గ్రంథాలయాన్ని సందర్శించి తప్పనిసరిగా కావలసిన సమాచారాన్ని తెలుసుకోవచ్చని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. బుధవారం గ్రంథాలయ పాలకుల దినోత్సవం సందర్భంగా కీర్తిశేషులు ఎస్ఆర్ రంగనాథన్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులకు పలు సూచనలు ఇస్తూ గ్రంథాలయ పాలకుడు ఏ విధముగా గ్రంథాలయం నుండి పాఠకులకు జ్ఞానాన్ని అందిస్తాడో అటువంటి జ్ఞానాన్ని పూర్తిస్థాయిలో తెలుసుకోవడానికి విద్యార్థినీ విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయంలో అందుబాటులో ఉండే వివిధ రకాల విజ్ఞానానికి చరిత్రకు ఇతర అంశాలకు సంబంధించిన పుస్తకాలను చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇన్చార్జి పాలకుడు సుధాకర్ రావు, వైస్ ప్రిన్సిపాల్ హవీలా, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పాఠశాల విద్య, ఉపాధ్యాయుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

### తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన యుఎస్ పిసి నాయకులు

**పెనుబల్లి ఆగస్టు 12 జనంసాక్షి**

పాఠశాల విద్య, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ యుఎస్ పిసి ఆధ్వర్యంలో బుధవారం పెనుబల్లి తహశీల్దార్ వీరభద్ర నాయక్ కు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం దశలవారీ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నేడు తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన చేపట్టి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు.ప్రధాన డిమాండ్లు పి ఆర్ సి నివేదికను వెంటనే తెప్పించుకుని సెప్టెంబర్ 1 నుండి అమలు చేయాలని,పాధ్యాయులు, పెన్షనర్లకు పెండింగ్‌లో ఉన్న 6 విడతల డిఎ లను వెంటనే విడుదల చేయాలని, సి పి ఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని,పాఠశాలల మూసివేత ఆలోచనను విరమించుకోవాలని,ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్‌ను తక్షణమే విడుదల చేయాలని,ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి, పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని,సమస్యలు పరిష్కారం కాని పక్షంలో ఈ నెల 19న జిల్లా కేంద్రాల్లో ధర్నాలు, ఆగస్టు 29న రాష్ట్ర రాజధానిలో వేలాది మంది ఉపాధ్యాయులతో భారీ నిరసన ప్రదర్శనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ బాధ్యులు జి వీరస్వామి, కె.శ్రీనివాస రావు, టీపీటీఫ్ బాధ్యులు వై.శ్రీనివాస్, టి ఏ పి ఆర్ ఏ బాధ్యులు వి వి రామారావు, ఎం నరసింహ రావు, మండల ఉపాధ్యాయులు కె చిన్న రాము, కె నాగేశ్వరరావు, టి మురళీకృష్ణ, జీ రవికుమార్, ఎస్ పుల్లారావు, జి హనుమంతు, పి ముత్తయ్య ఆర్ వీరభద్రరావు ఎస్ వెంకటేశ్వర్ రావు, ఎస్ ఎస్ ఏ బాధ్యులు ప్రకాష్, రమేష్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మైనార్టీల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి

**బూర్గంపహాడ్ ఆగస్టు 12 (జనంసాక్షి)**

పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మైనారిటీ జిల్లా నాయకులు మహమ్మద్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి మైనార్టీల అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈ క్రమంలో ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని మైనార్టీల సమస్యలు, అభివృద్ధిపై చర్చించి.. సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడడంతో పాటు యువతకు ఉపాధి, విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, మౌలిక సదుపాయాల కల్పనకు సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందిస్తూ మైనార్టీల సంక్షేమానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

## రోటర్లీబ్ ఆఫ్ రివర్ సైడ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**భద్రాచలం ఆగస్టు 12 (జనంసాక్షి)**

భద్రాచలంలోని పద్మావతి ఆసుపత్రిలో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్‌సైడ్ ఆద్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. రేడియాలజిస్టు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో సుమారు 50 మంది రక్తదానం చేసి ప్రభుత్వ ఆసుపత్రికి అందజేశారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ చత్తీస్గడ్, ఒడిశ, ఆంధ్రప్రదేశ్‌లోని మారుమూల ప్రాంతాల నుంచి భద్రాచలంకు వచ్చే గిరిజనుల్లో చాలా మంది అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రాణపాయ స్థితిలో ఉన్న వారికి సకాలంలో రక్తం అందించి ప్రాణాలు కాపాడేందుకు ఈ రక్తదాన శిబిబరం ఉపయోగపడుతుందని తెలిపారు.

## విద్యార్థులకు ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ

### మోటకొండూరు జెడ్పీహెచ్ఎస్‌లో కార్యక్రమం

### ఈ ఏడాది అత్యంత నాణ్యమైన యూనిఫాంలు: ప్రజాప్రతినిధులు

**మోటకొండూరు, ఆగస్టు 12(జనం సాక్షి):-**

మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బుధవారం ఉచిత ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరై విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. గతంతో పోలిస్తే ఈ విద్యా సంవత్సరం ప్రభుత్వం విద్యార్థులకు అత్యంత నాణ్యమైన ఏకరూప దుస్తులను (యూనిఫాం) అందజేసిందని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న మెరుగైన సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని, చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ వంగాల నిఖిత ఉపేందర్, మండల విద్యాధికారి (ఎంఈఓ) కేతిరెడ్డి రఘురాం రెడ్డి, ఏఏపీసీ చైర్మన్ వంగపల్లి సిద్ధమ్మ, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు ఘనంగా పట్టాభిషేకం

**భద్రాచలం ఆగస్టు 12 (జనంసాక్షి)**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారికి బుధవారం పట్టాభిషేకం ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రతి నిత్యకల్యాణం జరిగే కల్యాణంను నిర్వహించారు. అనంతరం ప్రతి నెల పుష్యమని నక్షత్రంగా నిర్వహించే శ్రీరామ పట్టాభిషేకాన్ని ఆలయ అర్చకులు, వేద పండితులు శాస్త్రోత్తంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాల నడుమ పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి కిరీటం, రాజదండం, ఛత్రం తదితర పట్టాభిషేక సంప్రదాయాలను నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. కాగా



భక్తులు పట్టాభిషేకాన్ని తిలకించడంతో పాటు ఆధ్యాత్మికనందాన్ని పొందారు. శ్రీరామసేవ మండపం ప్రాంగణం అంతా జై శ్రీరామ్ నామస్మరణతో మార్మోగింది.

## విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం అభినందనీయం

**తుంగతుర్తి ఆగస్టు 12 (జనం సాక్షి)**

పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్లేట్లు గ్లాసులు పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా పరిషత్ పాఠశాల హెడ్మాస్టర్ ఆకారపు రవికుమార్ అన్నారు బుధవారం మండల పరిధిలోని బండ రామారం ప్రాథమిక ,జిల్లా



పరిషత్ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య తన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పాఠశాల విద్యార్థులకు ప్లేట్లు , గ్లాసులు పంపించేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కోరుకొప్పుల నరేష్ గౌడ్, ఉపాధ్యాయులు కృష్ణ , నవీన.ఉమారాణి.. గ్రామ పెద్దలు కొల్లూరి మహేందర్. ఆకారపు భాస్కర్ యామారవి బైరోజు రామకృష్ణ కోరుకొప్పుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# టెంట్ డెకరేషన్ ఈవెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్నిక

## ఈవెంట్స్ సమాజానికి ఆర్థికంగా, సామాజికంగా ఎంతో మేలు చేస్తోంది



**మణుగూరు,ఆగస్టు 12 (జనంసాక్షి):** సమాజంలో టెంట్, డెకరేషన్, ఈవెంట్ ఆర్గనైజర్స్ డాన్స్ మాస్టర్స్ కళాకారుల సమాజానికి ఆర్థికంగా, సామాజికంగా ఎంతో మేలు చేస్తున్నారనీ టెంట్ డెకరేషన్ ౘ ఈవెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వజ్జ నరేష్ అన్నారు.బుధవారం మణుగూరు గోల్డెన్ ఫంక్షన్ హాల్ నందు ఈవెంట్స్ అసోసియేషన్ అధ్యక్షులను ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో నాలుగు మండలాలకు సంబంధించిన 114 మంది టెంట్, డెకరేషన్, ఈవెంట్స్ ఓనర్స్ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.పినపాక నియోజకవర్గం లోని మండలాల టెంట్ డెకరేషన్ ఈవెంట్స్ అసోసియేషన్ 2026 నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక .అధ్యక్షులు వజ్జ నరేష్, కార్యదర్శి అమర్, కోశాధికారి ఉమా మహేశ్వర్(డాన్స్ మాస్టర్) ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో టెంట్, డెకరేషన్, ఈవెంట్ ఆర్గనైజర్స్ డాన్స్ మాస్టర్స్ కళాకారుల పాత్ర చాలా ముఖ్యమైనది. వారు కేవలం శుభకార్యాలు జరిపించేవారు మాత్రమే కాదు, సమాజానికి ఆర్థికంగా, సామాజికంగా ఎంతో మేలు చేస్తున్నారు. ఈవెంట్స్ ద్వారా ఆర్థికాభివృద్ధి లక్షలాది మందికి జీవనోపాధి టెంట్ హౌస్ కార్మికులు, లైటింగ్ బాయ్స్, క్లీనర్స్ వంట వారికి నిరంతరం పని దొరుకుతుంది. పూలు, బట్టలు, లైటింగ్ సామాగ్రి రవాణా (ట్రాన్స్‌పోర్ట్) వ్యాపారాలు వృద్ధి చెందుతాయి. యువతకు పార్ట్-టైమ్ ఉద్యోగాలు ఈవెంట్ మేనేజ్‌మెంట్‌లో విద్యార్థులు, యువత పార్ట్-టైమ్ చేస్తూ డబ్బు సంపాదించుకుంటారు. ఈవెంట్ ప్లానర్స్ బాధ్యతలను భుజాన వేసుకోవడం వల్ల, కుటుంబ సభ్యులు ఎలాంటి ఒత్తిడి లేకుండా సంతోషంగా గడుపుతారు. మన సాంప్రదాయ పద్ధతులకు తగ్గట్టుగా డెకరేషన్ చేసి, పండుగల ప్రాముఖ్యతను కాపాడుతారు.కళలు, సంస్కృతి శారీరక దృఢత్వం కోసం డాన్స్ మాస్టర్స్ యువతలోని కళా నైపుణ్యాలను బయటకు తీసి, వారికి స్టేజ్ ఫీర్ పోగొడతారు. డాన్స్ అనేది ఒక మంచి వ్యాయామం. ఇది మానసిక ఉల్లాసాన్ని, శారీరక ఫిట్‌నెస్‌ను సాంస్కృతిక ప్రదర్శనలు, మానసిక ఆనందాన్ని ఇస్తుంది. అందమైన డెకరేషన్, లైటింగ్, సంగీతం మనుషులకు జీవి తాంతం గుర్తుండిపోయే మధురమైన జ్ఞాపకాలను అందిస్తాయి. కొత్త కొత్త థీమ్స్‌తో వేదికలను అలంకరించి, సమాజంలో కళాత్మకతపై గౌరవాన్ని పెంచుతారనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో టెంట్ డెకరేషన్ ఈవెంట్స్ వంట మాస్టర్లు పాల్గొన్నారు.



## పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయండి

○ అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇవ్వాలి

○టీజేఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్

○జర్నలిస్టుల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు టి జే ఎఫ్ వినతి

**ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో, ఆగస్టు 12(జనం సాక్షి)**

పెండింగ్ లో ఉన్నటువంటి అక్రిడేషన్ కార్డులన్నింటిని తక్షణమే మంజూరు చేయాలని .. గతంలో మాదిరిగా ఖమ్మం జిల్లాలో అర్హులైన జర్నలిస్టులందరికీ యధావిధిగా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టి జె ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ డిమాండ్ చేశారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ కు టి యు డబ్ల్యూ జే (టి జే ఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను నాయకులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. పెద్ద, మీడియం, చిన్న పత్రికలు, చానళ్లు, ఇండిపెండెంట్ జర్నలిస్టులుకు జిల్లా కేంద్రాలలో, మున్సిపాలిటీ కేంద్రాలలో ఉన్న రిపోర్టర్లకు కార్డులు తగ్గించటం వల్ల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారందరికీ కార్డులు మంజూరు చేయాలని కోరారు. గతంలో మాదిరిగానే ప్రస్తుతం నియోజకవర్గాల ఇన్చార్జిలకు జిల్లా కార్డులు ఇవ్వాలని, వారికి రాష్ట్రస్థాయి బస్సు పాసుల సౌకర్యం కల్పించాలని కోరారు. ఎంప్యానల్ ఉన్న కేబుల్ ఛానల్ కు వెంటనే అక్రిడేషన్ కార్డులు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు వివరించారు. పెండింగ్ లో ఉన్న అక్రిడేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్ స్పందిస్తూ తక్షణమే అక్రిడేషన్ కమిటీ సమావేశాన్ని ఏర్పాటు చేసి అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డులు వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని డి పి ఆర్ ఓ గౌస్ ను ఆదేశించారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జె టిజెఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్న బోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్ , యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, భాస్కర్, మందుల ఉపేందర్, హరీష్, మందటి రమణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్ రామి శెట్టి విజేత, అడపాల నాగేందర్, శాస్త్రి, ఫోటోగ్రాఫర్ రాజు, కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు నాగరాజు, అమరవరపు కోటేశ్వరరావు, ఎస్వీ రెడ్డి, రేపాక యాదగిరి, ఉల్లోజు రమేష్, నల్లమోతు శ్రీనివాస్, గోవిందు, రోసి రెడ్డి,ఇసంపల్లి వెంకటేశ్వర్లు, మాధవి, కిరణ్మయి, పెంటి వెంకటేశ్వర్లు, మోహన్, సాయి, గౌరీ శంకర్, పాశం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ కు టి ఆర్ టి యు టి ఎస్ వినతిపత్రం

**ఖమ్మం కార్పొరేషన్ ఆగస్టు 12 ( జనం సాక్షి )**



పి ఆర్ టి యు టి ఎస్ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ కు, పి ఆర్ టి యు టి ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు వారి బృందం కలిసి పలు అంశాలపై విదేశీ పత్రాన్ని అందించారు . పిఆర్సి అమలు , సిపియస్ రద్దు , పెండింగ్ డి ఏ లు మరియు పెండింగ్ బిల్లుల విడుదల కొరకు ఆగస్ట్ 17 న ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ కి తెలియచేశారు . జిల్లా విద్యా శాఖకు రెగ్యులర్ డి. ఇ. ఓ. లేకపోవటం వలన ఉపాధ్యాయులకు సర్వీస్ పరమైన విషయాల్లో జాప్యం జరుగుతోందని కావున రెగ్యులర్ డి.ఇ. ఓ. నియామకం కొరకు ప్రాతినిధ్యం చేయటమైనది . ఈ విషయంపై జిల్లా కలెక్టర్ ను , విద్యా శాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్ తో మాట్లడనునట్లు తెలియచేశారు . ఇటీవల సస్పెన్షన్ కి గురైన ఖమ్మం అర్బన్ మండల మహిళా ఉపాధ్యాయురాలి రిఇన్స్టేట్ విషయంపై ప్రాతినిధ్యం చేయగా సానుకూలంగా స్పందించి జిల్లా విద్యా శాఖ అధికారికి ఆదేశాలు జారీచేశారు . అనంతరం ఈనెల 17 న ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ దగ్గర ధర్నా చౌక్ లో చేపట్టనున్న ధర్నాకు సంబంధించి ఖమ్మం ఏసీపీ రమణమూర్తి ని కలిసి ధర్నా నిర్వహించడానికి అనుమతి తీసుకున్న జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు . ఈ కార్యక్రమం లో జిల్లా అసోసియేట్ అధ్యక్షులు విజయ్ అమృత్ కుమార్ , టీ . రత్న కుమార్ , రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రెబ్బా శ్రీనివాస్ , జిల్లా ఉపాధ్యక్షులు అజ్మీరా సోమ్లా , తాళ్లూరి చంద్ర శేఖర్ , లింగం సతీష్ , పత్రికా సబ్ ఎడిటర్ జి.వి.రమణ , వేణుమాధవ్ రావు , ఖమ్మం అర్బన్ మండల అధ్యక్షులు బొడ్డు రవి కిరణ్ , ఖమ్మం టౌన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పుసులురి శ్రీనివాస్ రావు , ఏ . శాంతా రెడ్డి , తల్లాడ మండల ప్రధాన కార్యదర్శి అద్దంకి గోపాల క్రిష్ణ , రఘునాథపాలెం మండల భాద్యులు మాతంగి వెంకట కిషోర్ తదితరులు పాల్గొన్నారు . జిల్లాలోని రాష్ట్ర , జిల్లా మరియు మండల భాద్యులు అన్నీ మండలాల ఉపాధ్యాయులు అత్యధిక సంఖ్యలో పాల్గొనేలా కృషి చేసి ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్ రావు కోరారు .

## విద్యుత్ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలతో నిరసన

**భద్రాచలం ఆగస్టు 12 (జనంసాక్షి)**

రాష్ట్ర టీజీపీఈజేఏసీ పిలుపు మేరకు విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ఉద్యోగులు చేస్తున్న న్యాయమైన ఆందోళనకు సంపూర్ణ మద్దతు తెలుపుతూ భద్రాచలంలో ఎన్పీడీసీఎల్ ఉద్యోగులంతా బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా భద్రాచలం ఎన్పీడీసీఎల్ డీఈ, జేఏసీ జిల్లా కన్వీనర్ జీవన్ కుమార్ మాట్లాడుతూ విద్యుత్ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఉద్యోగులంతా ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. కార్మికులు ఉద్యోగులు ఉద్యోగుల సంఘాలన్నీ ఏకమైనప్పుడే సమస్యలకు పరిష్కారం లభిస్తుంది అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటు కరిస్తే ఉద్యోగులు మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని, అంతా ఒక తాటి పైకి వచ్చి ఉద్యమించి న్యాయమైన హక్కులను పరిరక్షించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ నరసింహారావు, ఉమామహేశ్వరరావు, ఏఏవో సత్యనారాయణ, ట్రేడ్ యూనియన్ నాయకులు వెంకట్రాజు, రామకృష్ణ, ఉదయ్, కేటీఎన్ మూర్తి, ఏఈలు రోహిణి, జ్యోతి, ఉపేందర్, మహేష్, వెంకటేశ్వర్లు, వేణుగోపాల్, పద్మారావు, వెంకటేశ్వర్లు, మోహన్ రెడ్డి రాజారావు పాల్గొన్నారు.



# అక్రమ మట్టి మఫియాకి అండగా ఉన్న వ్యక్తి ఎవరు?

○దమ్మపేట మండల వ్యాప్తంగా అక్రమ మట్టి తోలకాలు

○అధికారులకు ఫోన్ కొడితే.. క్షణాల్లో దందారాయుళ్లకు లీక్!

○మామూళ్ల మత్తులో యంత్రాంగం!

**దమ్మపేట ఆగస్టు 12(జనంసాక్షి):** ప్రభుత్వ భూములు,చెరువులను పరిరక్షించాల్సిన రెవెన్యూ శాఖ,ఇరిగేషన్ శాఖ కళ్లముందే అక్రమ మట్టి దందా రాజ్యమేలుతోంది.దమ్మపేట మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ చెరువును,ఎర్రమట్టినీ మట్టి మఫియా గుల్లచేస్తోంది.అక్రమ మట్టితోలకాలకు అధికారులు పరిమిషన్ ఇవ్వకపోవడంతో రాత్రిపూట జేసీబీలతో ఎర్ర మట్టితో పాటుగా,చెరువు గుండెలను తవ్వేస్తూ, ట్రాక్టర్ల ద్వారా మట్టిని అక్రమంగా రవాణా చేస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల లీకులు... ఫిర్యాదుదారులకు బెదిరింపులు!**

ఈ అక్రమ తోలకాలపై స్థానిక అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే విస్తుపోయే నిజాలు బయటపడుతున్నాయి.ఫిర్యాదు అందగానే క్షేత్రస్థాయికి వచ్చి అక్రమాలను అడ్డుకోవాల్సిన సదరు అధికారులు క్షణాల వ్యవధిలోనే ఆ వివరాలను అక్రమ మట్టి దందారాయుళ్లకు చేరవేస్తున్నారు.ప్రభుత్వ ఆస్తిని కాపాడాలని బాధ్యతగా అధికారులకు సమాచారమిస్తే దందారాయుళ్లకు ఇన్ఫార్మర్లుగా మారి తమ ప్రాణాల మీదకు తెస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అర్ధరాత్రి అయితే ప్రత్యేక దందా..**

**వెనుక ఉన్న ఆ వ్యక్తి ఎవరు?**

అర్ధరాత్రి అయ్యిందంటే చాలు చెరువుల వద్ద, ఎర్ర మట్టి ప్రదేశాలలో జేసీబీలు,ట్రాక్టర్ల హోరు మొదలవుతోంది.అర్ధరాత్రి అధికారులు అందుబాటులో ఉండరనే ధైర్యమో,లేక మామూళ్లు గట్టిగా అందుతున్నాయో తెలియదు గానీ,ట్రిప్పుల కొద్దీ మట్టి గుట్టలు గుట్టలుగా కావలసిన వారికి అందుతుంది.ఇంత బహిరంగంగా మట్టి దందా సాగుతున్నా రెవెన్యూ యంత్రాంగం,ఇరిగేషన్ శాఖ మౌనం వహించడం వెనుక అసలు సూత్రధారులు ఎవరనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.కేవలం మామూళ్ల మత్తులోనే అధికారులు కళ్లు మూసుకున్నారా? లేక వెనుక ఏవైనా రాజకీయ పెద్ద తలకాయల హస్తం ఉందా?అని మండల ప్రజలు నిలదీస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్,మైనింగ్ శాఖ,ఇరిగేషన్ శాఖ ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి



దమ్మపేట మండల వ్యాప్తంగా చెరువులో,అక్రమ మట్టి తోలకాలపై విచారణ జరిపి, దందారాయుళ్లతో పాటు అక్రమార్కులకు బాధ్యతరహిత అధికారులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





## దివ్యాంగుడికి బ్యాటరీ వీల్ చైర్ అందజేత

### అందజేసిన ఐటీడీఏ పీవో, భద్రాచలం న్యాయాధికారి

భద్రాచలం ఆగస్టు 12 (జనంసాక్షి)

చర్ల మండలం బక్క చింతలపాడు గ్రామం నకు చెందిన మడకం ఈడమయ్య ఆరేళ్ల క్రితం రాడ్ బెండింగ్ పని చేస్తున్న సమయంలో రెండు కాళ్లు, చేతులు కోల్పోవడంతో దివ్యాంగుడయ్యారు. దీంతో ఆయనకు బుధవారం భద్రాచలం ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీవో బి.రాల్, జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ శివనాయక్ , గ్రామస్తుల సమక్షంలో ఈడమయ్యాకు రూ.లక్ష రూపాయలు విలువ గల ఆటోమెటిక్ వీల్‌చైర్‌ను అందజేశారు. అలాగే ఏదైనా చిరు వ్యాపారం పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకోవడానికి ఉపాధి నిమిత్తం 50 వేల రూపాయలు వికలాంగుల సంక్షేమం ద్వారా ఇప్పించడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ పిడి స్వర్ణలత లేనినా, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, సీనియర్ న్యాయవాదులు ఆలూరు సత్యనారాయణ, అంబేద్కర్ రామరాజు తిరుమల రావు, సాధన పల్లి సతీష్, దాట్ల సంధ్య, బి.శారద, గాయత్రి, వర్ధన్ మల్లేష్, బండ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతోనే సమగ్ర అభివృద్ధి

చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు, ప్రభుత్వ ఆసుపత్రులు మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. ఉపాధి హామీ పనులను గ్రామాల అవసరాలకు అనుగుణంగా చేపట్టి కూలీలకు ఉపాధి కల్పించడంతో పాటు గ్రామీణ మౌలిక వసతులు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, పేదలు?రైతులు?మహిళలు?బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.ప్రజల సమస్యలను అధికారులు నేరుగా తెలుసుకొని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతి శాఖ తన పరిధిలోని పనులపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ సమావేశంలో డిఎల్పిఓ, ఎంపీడీవో, తహసీల్దార్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.





## పీఆర్సీని వెంటనే ప్రకటించాలి

### యూఎస్పీసీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా

చంద్రుగొండ, ఆగస్టు 12(జనం సాక్షి):

ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పీఆర్సీని ప్రకటించి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యూఎస్పీసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రెండో దశ పోరాటంలో భాగంగా బుధవారం చంద్రుగొండ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రికి సంబంధించిన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించారు.ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి ఎస్. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలు అనేకం పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వెంటనే పీఆర్సీని ప్రకటించి అమలు చేయడంతో పాటు పెండింగ్‌లో ఉన్న కరవుభత్యం బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించి, సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు.అదేవిధంగా టీజీఎల్ఐ, జీపీఎఫ్ తదితర పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని, ఉపాధ్యాయుల ఇతర సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా అన్ని తహసీల్దార్ కార్యాలయాల ఎదుట ధర్నాలు నిర్వహించి, సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రాలు సమర్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి ఎన్. కిరణ్‌కుమార్, అధ్యక్షులు ఏ. శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎం. శరత్‌బాబు, బి. బిచ్చు, జి. హనుమ, టి. శ్రీరాములు, ఎన్. కౌశల్య, బి. అనిత, ఈ. శ్రీనివాసరావు, ఎల్. నరేష్, జి. సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## సాకేతపురి దాసాంజనేయ స్వామి ఆలయంలో అన్నప్రసాద వితరణ

బూర్గంపహాడ్ ఆగస్టు 12 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక సాకేతపురి దాసాంజనేయ స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పూజారి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో స్వామివారికి అభిషేకం, అలంకరణ, అష్టోత్తరం, ఆకుపూజ, హనుమాన్ చాలీసా తదితర పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదం వితరణ చేశారు. ఆలయ పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నందున దాతలు, భక్తులు తమ వంతు సహకారం అందించాలని ఆలయ కమిటీ కోరింది. కార్యక్రమంలో భక్తులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సారపాకలో వివాహిత ఆత్మహత్య..

బూర్గంపహాడ్ ఆగస్టు 12 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం సారపాక గ్రామానికి చెందిన దాసరి లత (38) బుధవారం ఆత్మహత్యకు పాల్పడింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకుని మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. అనారోగ్య సమస్యలు, మతిస్థిమితం సరిగా లేకపోవడం కారణంగానే ఆమె ఈ అఘాయిత్యానికి పాల్పడినట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. మృతురాలి అక్క మాదాబత్తుల సుధా ఇచ్చిన ఫిర్యాదు మేరకు బూర్గంపహాడ్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై వి. రామ్మూర్తి ఆధ్వర్యంలో దర్యాప్తు కొనసాగుతోంది.

## పీఆర్సీ సాధన కోసం ఉపాధ్యాయుల నిరసన

బూర్గంపహాడ్ ఆగస్టు 12 (జనంసాక్షి)

ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ చేపట్టిన రాష్ట్రవ్యాప్త దశలవారీ ఆందోళనలో భాగంగా బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉపాధ్యాయులు నిరసన చేపట్టారు. పలు విద్యాసంస్థలకు చెందిన ఉపాధ్యాయులు బూర్గంపహాడ్ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనలో పాల్గొన్నారు. మూడేళ్లుగా ఆలస్యమైన పీఆర్సీని వెంటనే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఆరు కరువు భత్యం (డీఏ) వాయిదాలను మంజూరు చేయాలని, రద్దు చేసిన పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్‌లో ఉన్న అన్ని రకాల బిల్లులను వెంటనే మంజూరు చేయాలని నినదించారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్‌కు తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు బి.బాలు, కార్యదర్శి ఎం.సత్యనారాయణ, సహాయ కార్యదర్శి టి.రమేష్, విజయశ్రీ, అరుణ, జేవీ రమణి, శంకర్, వేదవ్యాస్, టీపీటీఎఫ్ జిల్లా నాయకులు బి.ప్రసాదరావు, మండల కార్యదర్శి ఎం.రవి, జి.సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.




## సీఎస్ఆర్ నిధులతో మౌలిక వసతుల అభివృద్ధికి కేటీపీఎస్ సహకారం

### రూ.95.90 లక్షల మూడో, తుది విడత నిధుల చెక్కును జిల్లా కలెక్టర్ అంకిత్‌కు అందజేసిన కేటీపీఎస్ అధికారులు..

కొత్తగూడెం క్రైమ్, ఆగస్టు12 (జనంసాక్షి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మౌలిక వసతుల అభివృద్ధికి పాల్వంచలోని కేటీపీఎస్–7వ దశ సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) నిధుల ద్వారా చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి రూ.95,90,802ల మూడో మరియు తుది విడత నిధుల చెక్కును కేటీపీఎస్–7వ దశ చీఫ్ ఇంజనీర్ బి. శివరామ్ రెడ్డి జిల్లా కలెక్టర్ అంకిత్‌కు బుధవారం ఐ డి వో సి కార్యాలయం కలెక్టర్ ఛాంబర్ నందు అందజేశారు. ఈ కార్యక్రమంలో కేటీపీఎస్ సివిల్ విభాగం సూపరింటెండింగ్ ఇంజనీర్ యుగోపతి పాల్గొన్నారు.

కేటీపీఎస్ సీఎస్ఆర్ నిధులతో పాల్వంచ పట్టణంలోని ఇందిరానగర్ నుంచి గిరిజన ప్రాంతమైన జగన్నాథపురం వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు, పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల్లోని వివిధ గ్రామపంచాయతీల పరిధిలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ అభివృద్ధి పనుల కోసం మొత్తం రూ.2,39,70,802 నిధులను కేటాయించారు. ఇప్పటికే విడతల వారీగా నిధులు విడుదల చేయగా, తాజాగా రూ.95,90,802ల మూడో మరియు తుది విడత నిధుల చెక్కును జిల్లా కలెక్టర్ అంకిత్‌కు అందజేశారు.సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్, సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులు ఆయా ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు దోహదపడనున్నాయని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు . ప్రభుత్వ రంగ సంస్థలు సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రాంతాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సీఎస్ఆర్ నిధులను వినియోగిస్తూ మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన సూచించారు.కేటీపీఎస్–7వ దశ ఆధ్వర్యంలో సీఎస్ఆర్ నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయితే పాల్వంచ, లక్ష్మీదేవిపల్లి మండలాల పరిధిలోని ప్రజలకు మెరుగైన రహదారులు, డ్రైనేజీ సదుపాయాలు, విద్యుత్ వెలుగులు అందుబాటులోకి రావడంతో ఆయా ప్రాంతాల అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదలకు దోహదపడనున్నాయి అన్నారు.



# భక్తిశ్రద్ధలతో బోనాల ఉత్సవాలు

## బోనం ఎత్తి బంగారు మైసమ్మకు నైవేద్యం సమర్పించిన శ్రీ వాగ్దేవి కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్



**భువనగిరి, ఆగస్టు 12 (జనంసాక్షి)**
భువనగిరి బంజారాహిల్స్‌లోని శ్రీ వాగ్దేవి జూనియర్, ఒకేషనల్ కళాశాల ఆవరణలో బోనాల ఉత్సవాలను కళాశాల మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో బుధవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ స్వయంగా బోనం ఎత్తి బంగారు మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ దరిపల్లి ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. తరతరాలుగా వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలను పరిరక్షించడం తో పాటు వాటి విశిష్టతను నేటి యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. విద్యార్థులు విద్యతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించేలా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కళాశాలలో బోనాల ఉత్సవాలను నిర్వహించినట్లు తెలిపారు. బంగారు మైసమ్మ అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది సంప్రదాయ దుస్తుల్లో ఉత్సాహంగా పాల్గొని బోనాల వేడుకలను వైభవంగా నిర్వహించారు. దీంతో కళాశాల ఆవరణలో భక్తి, సాంస్కృతిక సందడి నెలకొంది. కార్యక్రమంలో కళాశాల మేనేజ్‌మెంట్ సభ్యులు, ప్రిన్సిపల్ కొలను శ్రావణ్‌రెడ్డి, అధ్యాపకులు యాకూబ్, మోయిన్, శైలజ, వీరయ్య, మహేందర్, మల్లేష్, శ్యామ్, రమేష్, సుమలత, సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





## హోంగార్డ్ రాజయ్య సేవలు అభినందనీయం

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా పోలీస్ భరోసా సెంటర్‌లో హోంగార్డుగా విధులు నిర్వర్తిస్తున్న రాజయ్య బుధవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ కె.నరసింహ రాజయ్య దంపతులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీసు శాఖలో సుదీర్ఘంగా 32 సంవత్సరాల పాటు పని చేసి ప్రజలకు సేవలు అందించి, ప్రజల మన్ననలు పొందిన రాజయ్య సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో ఆయన చూపిన అంకితభావం అభినందనీయమన్నారు. శేష జీవితాన్ని ఆయన కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా, ఆరోగ్యంగా, సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ రిజర్వ్ ఇన్స్పెక్టర్ నారాయణరాజు, ఆర్‌ఎస్‌ఐ అశోక్, రాజయ్య కుటుంబ సభ్యులు, పోలీస్ సిబ్బంది పాల్గొని రాజయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## మృతుల కుటుంబాలకు వేముల వీరేశం పరామర్శ



**చిట్యాల ఆగస్టు 12 (జనంసాక్షి):**
చిట్యాల మండలం చిన్నకపర్తి గ్రామానికి చెందిన గురుజ నర్సింహా గౌడ్, తీరందాస్ లింగయ్య మృతిచెందడంతో ప్రభుత్వ చీఫ్ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కుటుంబాలను పరామర్శించారు. మృతుల భౌతికకాయాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో చిన్నకపర్తి సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, పెద్దకపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిరం రత్నరెడ్డి, మెట్టు వెంకటేశం, వలిగొండ సత్యనారాయణ, పల్లపు ప్రశాంత్, అన్నెపు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో బస్ షెల్టర్ల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలి: కళ్లెం సురేందర్ రెడ్డి

**చండూరు, ఆగస్టు 12 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీ ప్రధాన చౌరస్తా, వాటర్ ట్యాంక్ సెంటర్ ప్రాంతాల్లో ప్రయాణికుల సౌకర్యార్థం బస్ షెల్టర్లు లేకపోవడంతో ప్రజలు ఎండ, వర్షాల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఉద్యమకారుడు కళ్లెం సురేందర్ రెడ్డి ఆరోపించారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ.. బుధవారం మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, కమిషనర్ మల్లేశం లకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రయాణికులకు సరైన నీడ లేక ఎండలోనే బస్సుల కోసం వేచి ఉండాల్సి వస్తోందని, వర్షాకాలంలో ఆశ్రయం లేక మహిళలు, వృద్ధులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని తెలిపారు. అలాగే రద్దీ సమయాల్లో బస్సుల రాకపోకలపై సరైన సమాచారం లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. చండూరు ప్రధాన చౌరస్తా, వాటర్ ట్యాంక్ సెంటర్ ప్రాంతాల్లో




వెంటనే ఆధునిక బస్ షెల్టర్లను నిర్మించాలని, ప్రయాణికులు కూర్చునేందుకు తగినన్ని బెంచీలు ఏర్పాటు చేయాలని, తాగునీటి సౌకర్యంతో పాటు ఇతర ప్రాథమిక వసతులు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆర్టీసీ బస్సులన్నీ నిర్దేశిత బస్ స్టాప్‌ల వద్దే ఆగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎర్రజల్ల లింగయ్య, మొండికత్తి నరసింహ, బోయపల్లి వీరేశం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత

**సూర్యాపేట(జనంసాక్షి):**
ఇటీవల మరణించిన జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ నగర్ కు చెందిన దివ్యాంగుడైన ఆదిమల్ల రవికుమార్ కుటుంబానికి ఆర్థిక భరోసాను కల్పిస్తూ దివ్యాంగులు అండగా నిలిచారు. వికలాంగుల మిత్రబృందం వారి సహకారంతో దివ్యాంగులు అందరూ కలిసి 40 వేల రూపాయల ఆర్థిక సహాయంను రవికుమార్ కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ నయీమ్, కొరివి సైదులు, బెంగారపు బిక్షపతి, వీరమల్ల యాదగిరి, కర్నాటి జయకృష్ణ, నల్లెడ మాధవరెడ్డి, యుద్ధ సైదులు, ఏలే జానయ్య, సీఎం సైదులు, ఉప్పెనపల్లి సైదులు, ఎరుకల రవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యానవన పంటలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చు

**-పంట మార్పిడితో అధిక లాభాలు**
**-వరికి బదులుగా ఆరుతడి పంటలు వేసుకోవాలి**
**-జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్**

**హుజూర్ నగర్ రూరల్, ఆగస్టు 12, (జనంసాక్షి):**
ఉద్యానవన పంటలతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని జిల్లా కలెక్టర్ తేజస్ నందు పవర్ అన్నారు. బుధవారం హుజూర్ నగర్ మండలం శ్రీనివాసపురం గ్రామంలో ప్రొఫెసర్ డాక్టర్ పారుపల్లి శ్రీనివాసరావు (శ్రీ శ్రీ )తన వ్యవసాయ క్షేత్రంలో 5 ఎకరాలలో గత 6 ఏళ్ల క్రితం వేసిన డ్రాగన్ ఫ్రూట్ తోటను ఆర్డీవో శ్రీనివాసులు, వ్యవసాయ అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ పరిశీలించి మాట్లాడారు. పంట మార్పిడి ద్వారా భూమికి ఉపశమనం కలుగుతుంది. ఎప్పుడు నీటిలో తడిసే వరి కాకుండా ఆరుతడి పంటలు వేయడం ద్వారా భూమిలోని భూసారం ద్వారా బలం చేకూరి పంటలు బాగా పండుతాయని కలెక్టర్ తెలిపారు. పంట మార్పిడితో అధిక లాభాలు ఉంటాయన్నారు. వరికి బదులుగా ఆరుతడి పంటలు వేసుకోవాలన్నారు. అనంతరం లక్కవరం గ్రామ రైతు వెంకటరెడ్డి సాగు చేస్తున్న మిర్చి, బంతి, కురగాయల సాగును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ బండ కవిత, మండల



వ్యవసాయ అధికారిని రావిరాల స్వర్ణ, ఏ డి ఏ ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు, ఉపాధి హామీ సిబ్బంది, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టుకు పాత యూనిఫామేనా?

## ◆రెండు నెలలు గడిచినా అందని కొత్త దుస్తులు.. ◆21 రకాల వస్తువుల కిట్ ఊసేది?

**మర్రిగూడ, ఆగస్టు 12 (జనం సాక్షి)**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కొత్త యూనిఫామ్‌లు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించినా.. క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభమై దాదాపు రెండు నెలలు గడుస్తున్నా అనేక పాఠశాలల్లో కొత్త యూనిఫామ్‌లు అందకపోవడంతో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విద్యార్థులు పాత దుస్తులతోనే హాజరుకావాల్సిన పరిస్థితి ఏర్పడిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
2026?27 విద్యా సంవత్సరం నుంచి రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఒకే విధమైన కొత్త యూనిఫామ్‌ను అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. గత యూనిఫామ్‌ల నాణ్యతపై వచ్చిన విమర్శల నేపథ్యంలో రంగు మార్పు కూడా చేపట్టనున్నట్లు తెలిపింది. అయితే విద్యా సంవత్సరం ప్రారంభమైనా కొత్త దుస్తులు అందకపోవడంపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో అసంతృప్తి నెలకొంది.

**కిట్ ఎక్కడ.. ఎప్పుడు?**
తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించేందుకు ఈ విద్యా సంవత్సరం నుంచి 21 రకాల వస్తువులతో కూడిన విద్యార్థి కిట్ అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. అయితే రెండు నెలలు గడుస్తున్నా కిట్ పంపిణీపై స్పష్టత లేకపోవడం ప్రశ్నార్థకంగా మారింది. కిట్‌లో ఏయే వస్తువులు ఉంటాయి? ఎప్పుడు పంపిణీ చేస్తారు? పాఠశాలలకు ఎప్పుడు చేరుతాయి? అనే విషయాలపై విద్యాశాఖ అధికారులు స్పష్టత ఇవ్వాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.




రాష్ట్రవ్యాప్తంగా సుమారు 26 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. మర్రిగూడ మండలంలోని 32 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 2,300 మంది విద్యార్థులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇంతమంది విద్యార్థులకు అవసరమైన యూనిఫామ్‌లు సకాలంలో అందకపోవడం విద్యాశాఖ పనితీరుపై ప్రశ్నలు తలెత్తేలా చేస్తోందని పలువురు అంటున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం నాటికైనా అన్ని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కొత్త యూనిఫామ్‌లు అందించాలని తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. పాఠశాలల వారీగా అవసరమైన దుస్తులను వెంటనే సరఫరా చేయడంతో పాటు 21 రకాల వస్తువులతో కూడిన కిట్ల పంపిణీపై స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని కోరుతున్నారు. ప్రభుత్వ విద్యను బలోపేతం చేస్తామని చెబుతున్న ప్రభుత్వం.. ఇచ్చిన హామీలను సకాలంలో అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## అనుమానస్పద స్థితిలో మృతదేహాలు లభ్యం

### సంఘటనా స్థలాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ కె.నరసింహా

**సూర్యాపేట (జనంసాక్షి):**



మోతె మండల కేంద్రం సమీపంలో జాతీయ రహదారి వెంట కాళ్లు, చేతులు కనిపించేలా భూమిలో పాక్షికంగా పాతిపెట్టిన మృతదేహాలను పోలీసులు వెలికి తీశారు. సంఘటనా స్థలాన్ని బుధవారం జిల్లా ఎస్పీ కె.నరసింహ పరిశీలించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ భూమిలో పాక్షికంగా పాతిపెట్టిన మృతదేహా లకు సంబంధించిన సమాచారాన్ని స్థానిక ప్రజలు ఇవ్వగానే డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, సిఐ రామకృష్ణారెడ్డి, స్థానిక ఎస్ఐ, క్లూస్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను వెలికి తీయడం జరిగిందన్నారు. మృతులు బీక్యాతండాకు చెందిన బూబా, నాగుగా గుర్తించినట్లు తెలిపారు. ఈ సంఘటనపై మోతె పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా కొట్టి చంపి ఇక్కడకు తెచ్చి పూడ్చి ఉంటారనే కోణంలో విచారణ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సంఘటనకు పాల్పడ్డవారిని పట్టుకుని, చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

## గ్రంథాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**హుజూర్ నగర్, ఆగస్టు 12, (జనంసాక్షి):**



పట్టణంలోని గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బుధవారం గ్రంథాలయంలోని వసతులను పరిశీలించి, విద్యార్థులు, నిరుద్యోగ అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలపై ఆరా తీశారు. స్టడీ చైర్లు, లైటింగ్ తదితర వసతులు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రంథాలయ అభివృద్ధికి రూ.2 లక్షలు కేటాయించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ ముచ్చటించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యర్థన మేరకు గ్రంథాలయాన్ని 365 రోజులు తెరిచి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఎమ్మార్వో కవిత, లైబ్రరీ ఇన్‌చార్జి శ్రీధర్ రెడ్డి, సిబ్బంది మధు, నిరుద్యోగ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.



## రైతులు వర్షాధార పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలి

### మండల ప్రత్యేక అధికారి భారతి

**నూతనకల్ ఆగస్టు 12(జనంసాక్షి)**
మండల పరిధిలోని బిక్కుమళ్ళ గ్రామంలో ఆరుతడి పంటలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బుధవారం మండల ప్రత్యేక అధికారి భారతి మాట్లాడుతూ ఎల్ నీనో ఎఫెక్ట్ తో గ్రౌండ్ వాటర్ శాతం పడిపోవడం వలన నీటిని తక్కువ ఉపయోగించుకునే పంటలు పెసర కంది మినుము పత్తి పామ్ ఆయిల్ పంటలు వేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీత, ఏఈఓ సంధ్య, పంచాయతీ కార్యదర్శి ఉమేష్, జిపిఓ కవిత, రైతులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఉద్యోగి దారెల్లి రాములు కుటుంబాన్ని పరామర్శించిన రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి నాగన్న గౌడ్

### -మంత్రి ఉత్తమ్ సహకారంతో ఆర్థిక సాయం అందిస్తామని భరోసా

**హుజూర్‌నగర్, ఆగస్టు 12 (జనంసాక్షి) :**



గత వారం అనారోగ్యంతో మృతి చెందిన హుజూర్‌నగర్ మున్సిపాలిటీ కామాటి దారెల్లి రాములు కుటుంబాన్ని రాష్ట్ర ఐఎన్టియుసి ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్ పరామర్శించారు. బుధవారం రాములు కుటుంబ సభ్యులను నాగన్న గౌడ్ కలిసి ప్రగాఢ సానుభూతి తెలిపి , కొంత ఆర్థిక సహాయాన్ని అందజేసి రాములు చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ “రాములు మున్సిపాలిటీలో నిబద్ధతతో విధులు నిర్వర్తించారు. ఆయన సేవలు మరువలేనివి. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటాం. మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ద్వారా ప్రభుత్వ సహాయ సహకారాలు అందేలా చర్యలు తీసుకుంటాం” అని భరోసా ఇచ్చారు. రాములు ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 14వ వార్డ్ కాంగ్రెస్ ఇంచార్జ్ కోల్లపూడి యోహాన్, మాజీ కౌన్సిలర్ చింతకాయల రాము, ఐఎన్టియుసి రైస్ మిల్స్ అధ్యక్షుడు సలిగంటి జానయ్య, యూత్ నాయకుడు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళ దారుణ హత్యపై బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### ఎమ్మెల్యే బాలు నాయక్

**కొండమల్లేపల్లి, ఆగస్టు 12 (జనంసాక్షి):**
కొండమల్లేపల్లి పట్టణానికి చెందిన నాగార్జున స్కూల్ డైరెక్టర్ రూపరెడ్డి అనుమానాస్పదంగా మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ ఆసుపత్రికి చేరుకొని ఆమె భౌతికకాయానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలు నాయక్ మాట్లాడుతూ ప్రముఖులు నివాసముండే జేబిలో మహిళా హత్య ఘటనపై సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలికితీసి ఘటనకు బాధ్యులైన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని కొండమల్లేపల్లి సీఐని ఎమ్మెల్యే ఆదేశించారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీస్ అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలని సూచించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్ట నిఘాను పెంచాలని సూచించారు. వారివెంట ఎస్ఐ అజ్మీరా రమేష్, చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.



## భువనగిరి రహదారుల అభివృద్ధికి గడ్కరీకి ఎంపీ చామల వినతి

### కేంద్రీయ విద్యాలయం సమీపంలో సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టాలి

### ఎన్‌హెచ్-163ను ఆరు లైన్లుగా విస్తరించాలి.. కీలక జంక్షన్ల వద్ద అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్లు నిర్మించాలి

**భువనగిరి, ఆగస్టు 12 (జనంసాక్షి)**
భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ పరిధిలో రహదారి భద్రత, మౌలిక వసతుల అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని భువనగిరి ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి కేంద్ర రోడ్డు రవాణా, రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కోరారు. ఈ మేరకు ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి పలు కీలక రహదారి ప్రాజెక్టులపై సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించారు. హైదరాబాద్-వరంగల్ మధ్య ప్రధాన రవాణా మార్గంగా ఉన్న ఎన్‌హెచ్-163ను ఆరు లైన్ల జాతీయ రహదారిగా అప్‌గ్రేడ్ చేయాలని ఎంపీ కోరారు. ఈ మార్గంలో పెరుగుతున్న జనాభా, పట్టణీకరణ, పారిశ్రామిక కార్యకలాపాలు, వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని రహదారి విస్తరణతో పాటు అనుబంధ మౌలిక వసతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని వివరించారు.



**కేంద్రీయ విద్యాలయం వద్ద సర్వీస్ రోడ్లు..**
భువనగిరిలోని కేంద్రీయ విద్యాలయం (కేవీ స్కూల్) సమీపంలో సర్వీస్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ఎంపీ ప్రత్యేకంగా కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానిక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా రహదారి భద్రతా చర్యలు చేపట్టాలని కోరారు.
అలాగే అనంతారం క్రాస్‌రోడ్డు వద్ద అండర్‌పాస్ లేదా సర్వీస్ రోడ్లు, ప్రభుత్వ ఐటీఐ కళాశాల?రామకృష్ణాపురం గ్రామ క్రాస్‌రోడ్డు వద్ద అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని కోరారు. స్వర్ణగిరి ఆలయం వద్ద వెహిక్యులర్ అండర్‌పాస్, సింగన్నగూడెం క్రాస్‌రోడ్డు వద్ద సర్వీస్ రోడ్లు, అండర్‌పాస్‌లను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పగిడిపల్లి 12వ వార్డులో పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులను పూర్తి చేయడంతో పాటు బీబీనగర్ ఎయిమ్స్ వద్ద ఇప్పటికే మంజూరైన ఆరు లైన్ల ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని ఎంపీ కోరారు. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గంలో రహదారి కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ రద్దీ నియంత్రణ, ప్రజలకు సురక్షితమైన రాకపోకలు కల్పించేందుకు ఈ పనులు అత్యంత కీలకమని ఎంపీ చామల కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడంతో పాటు ప్రతిపాదిత ప్రాజెక్టులకు అవసరమైన అనుమతులు, ప్రక్రియలను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.